


జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 133 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజీలు : 8, వెల రూ. 5, సోమవారం - 26 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad

## తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి.

తెలంగాణలో మరో ఐదురోజులు వానలే వానలు..!

పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాపాతం రికార్డయ్యింది..

ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది..




తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. నిన్న సిద్దిపేట జిల్లాలో భారీ వర్షాలు కురవగా. మిగతా..2లో

## భారత ప్రధాని మోడీని ఆహ్వానించిన పాకిస్థాన్

(సీహెచ్‌జీ) సమావేశంలో పాల్గొనేందుకు తమ దేశానికి రావాలని పాకిస్థాన్ కోరింది.

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని శత్రుదేశం పాకిస్థాన్ ఆహ్వానించింది.

అక్టోబరు 15-16 తేదీల్లో సీహెచ్‌జీ శిఖరాగ్ర సదస్సుకు ఏర్పాట్లుచేస్తుంది.




భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని శత్రుదేశం పాకిస్థాన్ ఆహ్వానించింది. తమ దేశంలో పర్యటించాలని కోరింది. వచ్చే అక్టోబరు నెలలో నిర్వహించబోయే కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్స్ (సీహెచ్‌జీ) సమావేశంలో పాల్గొనేందుకు తమ దేశానికి రావాలని పాకిస్థాన్ కోరింది. ఈ పిలుపును మోడీతో సహా షాంఘై సంస్థకు చెందిన ఇతర నేతలనూ కూడా ఆహ్వానించింది. ఈ సదస్సు ఇస్లామాబాద్ కేంద్రంగా జరుగనుంది. ఈ సమావేశం గత యేడాది బిష్కెక్‌లో జరిగింది. మిగతా..2లో

## యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్?





- సీపీఎస్ స్థానంలో కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్
- యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌లో ఏ ఏ ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనాలు అందుతాయి.
- ప్రభుత్వ వాటా 14.5 శాతం నుంచి 18 శాతానికి పెరుగుతుంది. మిగతా..2లో

# టీడీపీకి యువ రక్తం..

## రెండు కీలక బాధ్యతలు ఉన్నాయన్న సీబీఎన్

- పార్టీలో యువకులకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.
- రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి టీడీపీ శ్రేణులు, అభిమానులు ఎన్టీఆర్ భవన్‌కి తరలివచ్చారు.
- టీటీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.
- తెలుగు ప్రజలు 45 ఏళ్లగా నన్ను ఆశీర్వదిస్తూ వస్తున్నారు.
- పార్టీలో యువ రక్తానికి అధిక ప్రాధాన్యం ఇస్తాం.






హైదరాబాద్: తెలంగాణ తెలుగు దేశం పార్టీకి నూతన జవసత్వాలు అందించడానికి ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఆయన యువ రక్తాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు. పార్టీలో యువకులకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. ఆదివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో బాబు.. టీటీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి టీడీపీ శ్రేణులు, అభిమానులు ఎన్టీఆర్ భవన్‌కి తరలివచ్చారు. ఈ సందర్భంగా బాబు.. రాష్ట్రంలో పార్టీ పటిష్టతపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## యూ అంటే యూటర్న్..

## మోదీ ప్రభుత్వంపై ఖర్గే సెటైర్లు..




మహిళలపై నేరాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం

ఉద్యోగుల భవిష్యత్తుకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరమని ప్రధాని పేర్కొన్నారు.

విజయ్ అనేక సవాళ్లను అధిగమించాలి..

ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి కేంద్రప్రభుత్వం ఏకీకృత పెన్షన్ స్కీమ్ పేరిట కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ఉద్యోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందంటూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. మిగతా..2లో




## మంత్రి లోకేష్ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తారు..

పిల్లల భవిష్యత్‌కు సానుకూల చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

విద్యాశాఖను తీసుకోవద్దని నారా లోకేష్‌కు చాలా మంది సూచించారు..

సమస్యల పరిష్కారంపై సీఎం చంద్రబాబు దృష్టిపెడుతున్నారని ఆయన చెప్పారు. మిగతా..2లో

## వైసీపీ నేతలు అహంకారం వీడాలి..




- ఎమ్మెల్సీని పార్టీ నుంచి సస్పెండ్ చేసి రాజకీయాల నుంచి తొలగించాలని మాజీ సీఎం,
- మహిళలను ఎలా వేధించాలనే అంశంపై శిక్షణ ఇప్పిస్తారని మాణిక్యవరప్రసాద్ విమర్శలు
- అచ్యుతాపురం బాధితుల పరామర్శకు వెళ్లి వెకిలి నవ్వులు నవ్వటం, మిగతా..2లో

# హైడ్రా కూల్చివేతలపై అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు..

- ఎక్కడైనా చూసినా అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయ్..!
- ఇప్పటికే చాలా మంది ప్రజా ప్రతినిధుల నుంచి హైడ్రా తీసేయాలనే డిమాండ్
- రోజులో పదుల సంఖ్యలో కట్టడాలపై హైడ్రా కొరడా ఝులిపిస్తున్నే ఉంది.
- మొత్తం హైడ్రా వ్యవహారంపై అసదుద్దీన్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు






హైదరాబాద్ : హైడ్రా.. ఇప్పుడీ పేరు ఎవరినోట వచ్చినా, ఎక్కడైనా చూసినా అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయ్..! ఎప్పుడు తమవంతు వస్తుందో..

# తప్పు చేస్తే క్షమించను..

- రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువ పెంపుపై సమావేశంలో చర్చ
- పలువురి అధికారుల పనితీరు బాలేదని.. మార్పుకోకపోతే చర్యలు
- పలు అంశాలపై అధ్యయనం కోసం అధికారులు ఇటీవలే వివిధ రాష్ట్రాల్లో పర్యటించారు.

**అధికారులకు మంత్రి పొంగులేటి వార్నింగ్**




హైదరాబాద్: రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మిగతా..2లో

## ఏలూరులో తొలిసారి ఆగిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్




- వందే భారత్ రైలుకు ఏలూరులో హాల్టు ఇవ్వడంపై మంత్రి పార్థసారధి,
- మార్గమధ్యలో ఈ రైలు ఆరుచోట్ల ఆగుతుంది.
- ఏలూరులోనూ రైలును ఆపాలని నిర్ణయం తీసుకుంది.
- వందే భారత్ రైలుకు ఏలూరులో హాల్టు ఇవ్వడంపై మంత్రి పార్థసారధి, మిగతా..2లో

# తెలంగాణాలో చంద్రబాబు అదిరిపోయే ప్లాన్..

తెలంగాణా టీడీపీ కమిటీలు రద్దు చేసిన చంద్రబాబు

పార్టీ శ్రేణులకు సభ్యత్వాలపై చంద్రబాబు దిశానిర్దేశం

రెండు రాష్ట్రాలు రెండు కళ్లలాంటివి

కొత్త కమిటీలు ఏర్పాటు చెయ్యనున్న చంద్రబాబు

చంద్రబాబు తెలంగాణ రాష్ట్రంలోని పార్టీ జిల్లా, మండల కమిటీలు అన్నింటిని రద్దు చేశారు.




తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. నేడు హైదరాబాద్లోని ఎన్టీఆర్ భవన్ వేదికగా పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించిన చంద్రబాబు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయాలని నిర్ణయించిన ఆయన తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అవసరాన్ని పార్టీ నేతలతో చర్చించారు. ఇక ఇదే సమయంలో చంద్రబాబు తెలంగాణ రాష్ట్రంలోని పార్టీ జిల్లా, మండల కమిటీలు అన్నింటినీ రద్దు చేశారు. తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడిగా త్వరలోనే ఒక కీలకమైన వ్యక్తికి బాధ్యతలు అప్ప గిస్తున్నట్టు, అలాగే నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ఇంకా మిగతా..2లో

# కూల్చివేతలపై హైడ్రా రిపోర్ట్..




గత నెల రోజులుగా నగర వ్యాప్తంగా పలు ఆక్రమిత స్థలాల్ని కబ్జాసురుల

హైదరాబాద్, జీహెచ్ఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకుంటోంది.

ధ్యేయంగా సాగుతున్న హైడ్రా సంచలనాలకు కేరాఫ్‌గా మారింది.

ఈ ఘటనతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కసారిగా హైడ్రా పేరు మార్మోగిపోయింది.

హైదరాబాద్: భాగ్యనగరంలో జలవనరులు, ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల చెర నుంచి విడిపించటమే ధ్యేయంగా సాగుతున్న హైడ్రా సంచలనాలకు కేరాఫ్‌గా మారింది. గత నెల రోజులుగా నగర వ్యాప్తంగా పలు ఆక్రమిత స్థలాల్ని కబ్జాసురుల చెర నుంచి విడిపిస్తున్న హైడ్రా ఇప్పటి వరకు జరిగిన పురోగతిపై ఆదివారం రిపోర్ట్ రెడీ చేసింది. గత కొన్ని రోజులుగా హైదరాబాద్, జీహెచ్ఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకుంటోంది. హీరో అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను జీహెచ్ఎంసీ సిబ్బందితో

## మంత్రి లోకేష్ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తారు..

మొదటి పేజి తరువాయి

అమరావతి: శ్రీకాకుళం జిల్లాలో పీఆర్‌టీయూ యూనియన్ భవనాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. విద్యాశాఖను తీసుకోవద్దని నారా లోకేష్‌కు చాలా మంది సూచించారు.. కానీ మోజుతో కాదు ఛాలెంజ్‌గా తీసుకుని ఆయన విద్యా శాఖను నిర్వహిస్తున్నారని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, పిల్లల భవిష్యత్‌కు సానుకూల చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రభుత్వం వచ్చింది, ఏంటి రెస్పాన్స్ లేదని ఉపాధ్యాయులకు అనిపించవచ్చు.. కానీ రాష్ట్రం పరిస్థితులు చూస్తే అర్థం అవుతుందన్నారు.

### జియో పేరుతో మోసాలు.. తస్మాత్ జాగ్రత్త!

క్లాస్ రూంలో ఉంటే పరిస్థితులు తెలుస్తుందో లేదో కానీ, సచివాలయంలో కూర్చుంటే బాగోతం తెలుస్తుందన్నారు. చాలా పెద్ద ఇబ్బందులు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. సమస్యల పరిష్కారంపై సీఎం చంద్రబాబు దృష్టిపెడుతున్నారని ఆయన చెప్పారు. కాస్త సమయం ఇస్తే జీవో 117 నుంచి ప్రతీ సమస్య పరిష్కరిస్తారని వెల్లడించారు. టీచర్స్‌కి అన్ని విధాలా గౌరవం ఇవ్వడానికి సీఎం చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అంతా సహకరించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కోరారు. రానున్న రోజులలో శ్రీకాకుళం జిల్లాకి శాశ్వత కార్యక్రమాలు చేయాలని భావిస్తున్నానని పేర్కొన్నారు. యువకుడినైన తాను కేంద్ర మంత్రి అయ్యానంటే సిక్కోలు ప్రజల చలవేనని స్పష్టం చేశారు.

## తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి.

మొదటి పేజి తరువాయి

పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాపాతం రికార్డయ్యింది. మరో వైపు రాగల ఐదురోజుల పాటు తెలంగాణవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. పలుచోట్ల గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వస్తాయని.. ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలుపడే ఛాన్స్ ఉందని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా మిరుదొడ్డిలో 7.5 సెంటీమీటర్లు, సిద్దిపేట అర్బన్‌లో 6.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

## భారత ప్రధాని మోడీని ఆహ్వానించిన పాకిస్థాన్

మొదటి పేజి తరువాయి

ఇందులో భారత్ తరపున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరయ్యారు. అయితే, పాకిస్థాన్‌తో మనకు సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. పైగా అక్కడ భద్రతా ఏర్పాట్లపై అనుమానాల నేపథ్యంలో ప్రధాని మోడీ ఈ సదస్సుకు హాజరయ్యేందుకు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. ఈసారి కూడా విదేశాంగ మంత్రి జైశంకర్‌ను పంపించే అవకాశం ఉందని అనధికారిక సమాచారం. అయితే, జమ్మూలో ఇటీవలి ఉగ్రదాడుల నేపథ్యంలో విదేశాంగ మంత్రి భద్రతపై నిఘా వర్గాలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. 2015లో అప్పటి మన విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్థాన్‌లో పర్యటించారు. అదే చివరి పర్యటన. ఆ తర్వాత భారత్ నుంచి కేంద్రంలోని పెద్దలు ఎవరూ ఆ దేశంలో పర్యటించలేదు. ఇదిలావుంటే, సీహెచ్‌జీ అంటే ఏమిటి? ప్రాంతీయ భద్రత, మధ్య ఆసియా దేశాలతో సహకారం వంటి అంశాల పర్యవేక్షణకు ఏర్పాటైందే కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ (సీహెచ్‌జీ). రష్యా, చైనా నేతృత్వంలోని సీహెచ్‌జీలో భారత్, పాక్ సభ్యులుగా ఉన్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్ దీనికి అధ్యక్షత వహిస్తోంది. అక్టోబరు 15-16 తేదీల్లో సీహెచ్‌జీ శిఖరాగ్ర సదస్సుకు ఏర్పాట్లుచేస్తుంది. అయితే, ప్రత్యక్షంగా పాల్గొనే వీలుకుదరని నేతల కోసం వర్చువల్ విధానం ఏర్పాటు చేస్తారా లేదా అనేది పాక్ ఇంకా వెల్లడించలేదు.

## తప్పు చేస్తే క్షమించను..

మొదటి పేజి తరువాయి

ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఎంసీహెచ్‌ఆర్డీలో సమావేశమయ్యారు. సబ్ రిజిస్ట్రార్లు, డీఐజీలు, జాయింట్ డీజీలు, ఐజీ, అదనపు ఐజీ స్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా సమావేశంలో రెవెన్యూ శాఖ అధికారులపై మంత్రి కోపడ్డారు. పలువురి అధికారుల పనితీరు బాలేదని.. మార్చుకోకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువ పెంపుపై సమావేశంలో చర్చ జరిగింది. ఉద్యోగుల సమస్యలు, బకాయిలతోపాటు పలు అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పలు అంశాలపై అధ్యయనం కోసం అధికారులు ఇటీవలే వివిధ రాష్ట్రాల్లో పర్యటించారు. వారు తెచ్చిన నివేదికలను మంత్రి పరిశీలించారు. "అధికారులు తప్పు చేస్తే క్షమించేది లేదు. రెవెన్యూ వ్యవస్థకు మంచి పేరు తీసుకురండి. మానవత్వంతో విధులు నిర్వహించండి. ఎవరిమీద నాకు కోపం లేదు. ప్రభుత్వం స్థలాన్ని పేదవాడికి ఇవ్వాలి. ప్రభుత్వ భూములను బడాబాబులకు రిజిస్ట్రేషన్ చేస్తే ఎంతటి వారినైనా సహించేదిలేదు. అన్ని శాఖల వారీగా నిరంతరం సమీక్ష నిర్వహిస్తుంటా. పదోన్నతుల విషయంలో ఎవరి ప్రమేయంగానీ, పైరవీలుగానీ అవసరం లేదు. అన్ని నేనే చూసుకుంటా. అన్ని శాఖల వారిలా నేను కాదు.. చాలా స్ట్రిక్ట్‌గా ఉంటాను. రెవెన్యూ శాఖలో కొందరు అధికారుల తీరుపై సిగ్గుపడుతున్నా. రాబోయే రోజుల్లో అధికారులంతా తలెత్తుకునేలా చేస్తా. ప్రమోషన్ల కోసం రాజకీయ నాయకుల మద్దతు తీసుకొచ్చినా వృథా ప్రయాసే. మీ రాజకీయ నాయకుడికి సంబంధించిన లేఖ తీసుకొస్తే నవ్వుతా. ఎవరైతే ఈ శాఖకు మంచి పేరు తెస్తే వాళ్ళని గుర్తిస్తా. తెలిసి తెలియన్నట్టు నటిస్తే సీరియస్ యాక్షన్ తీసుకుంటా" అని మంత్రి పొంగులేటి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.

## టీడీపీకి యువ రక్తం..

మొదటి పేజి తరువాయి

రానున్న రోజుల్లో పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సూచించారు. సమావేశం అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. "మీ అందరినీ కలవడానికి వచ్చాను. తెలుగు ప్రజలు 45 ఏళ్లగా నన్ను ఆశీర్వదిస్తూ వస్తున్నారు. టీడీపీని బలోపేతం చేశారు. అందుకుతగినట్లే పార్టీ నిరంతరం ప్రజలకు సేవ చేస్తోంది. ఈ కార్యక్రమంలో టీటీడీపీని బలోపేతం చేయాలని నిర్ణయించాం. హడ్‌హాక్ కమిటీలు రద్దు చేశాం. కొత్త కమిటీలు వేస్తాం. ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తాం. పార్టీలో యువ రక్తానికి అధిక ప్రాధాన్యం ఇస్తాం. వారిని ప్రోత్సహిస్తాం. నాపైన రెండు భాధ్యతలు ఉన్నాయి. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడం, రాక్షస పాలనను అంతమొందించి రాష్ట్రంలో సుభిక్ష పాలన సాగాలని నన్ను గెలిపించిన ఏపీ ప్రజలకు న్యాయం చేయడం. ఇకపై తెలంగాణకు ప్రతి 15 రోజులకొకసారి వస్తా. మీ అందరి అభిప్రాయాలు తీసుకుంటా. అందరి నిర్ణయాల మేరకే పార్టీలో నిర్ణయాలుంటాయి" అని చంద్రబాబు స్పష్టం చేశారు

### బాబుని కలిసిన బాబు మోహన్..

ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కి సీఎం చంద్రబాబు వస్తున్నారని తెలుసుకున్న మాజీ మంత్రి బాబుమోహన్, ఆయన్ని కలిసేందుకు వచ్చారు. సీఎంను కలిశాక కాసేపు ముచ్చటించారు. అనంతరం తిరుగుపయనమయ్యారు. అయితే బాబు మోహన్ త్వరలో తెలంగాణ టీడీపీలో చేరే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. చంద్రబాబుతో ఇదే అంశంపై మాట్లాడారని చెబుతున్నారు. కాగా, బాబు మోహన్ రాజకీయ జీవితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ నుంచే ప్రారంభమైంది.

## వైసీపీ నేతలు అహంకారం వీడాలి..

మొదటి పేజి తరువాయి



గుంటూరు జిల్లా: వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంత్ బాబు తన వికృత చేష్టలతో అప్రదిష్ట పాలయ్యారని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆరోపణలు చేశారు. ఆ ఎమ్మెల్సీని పార్టీ నుంచి సస్పెండ్ చేసి రాజకీయాల నుంచి తొలగించాలని మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని డిమాండ్ చేశారు. జగన్ పార్టీ కార్యకర్తలకు అనంత్ బాబు దళితులను ఎలా చంపాలి, మహిళలను ఎలా వేధించాలనే అంశంపై శిక్షణ ఇప్పిస్తారని మాణిక్యవరప్రసాద్ విమర్శలు చేశారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. త్వరలోనే వైసీపీ ఎమ్మెల్సీ వైఖరీపై ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని కలుస్తామని అన్నారు. ఆ పార్టీ నేతలు అనంత్ బాబు, తోట త్రిమూర్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అహంకారాన్ని వైసీపీ నేతలు వదులుకోవాలని చెప్పారు. నేరాలు ఎలా చేయాలనే అంశంపై వీరంతా శిక్షణ ఇవ్వడమా.. సిగ్గు చేటని డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు.

### జగన్ మానసిక పరిస్థితిపై అనుమానాలు: కనపర్తి శ్రీనివాసరావు

జగన్ మానసిక పరిస్థితిపై ప్రజలకు అనుమానాలు కలుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఆరోపణలు చేశారు. అచ్యుతాపురం బాధితుల పరామర్శకు వెళ్లి వెకిలి నవ్వులు నవ్వటం, వినుకొండలో విలేఖరులు ప్రశ్నిస్తే " ఫ్లో పోతుంది ఆగండయ్యా అంటూ.. ఇప్పుడు నేనేం మాట్లాడుతున్నాను " అంటూ పక్కనున్న మాజీ మంత్రి అంబటి రాంబాబుని అడగటం చూస్తుంటే 11 సీట్ల ప్రభావంతో మతి భ్రమించినట్లుంది" ఉందని కనపర్తి శ్రీనివాసరావు విమర్శలు చేశారు.

## యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్?

మొదటి పేజి తరువాయి

ఢిల్లి : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోడీ సర్కార్ తీపి కబురు అందించింది. సీపీఎస్ స్థానంలో కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యూపీఎస్) అమలు చేయాలని నిర్ణయించింది. 2004 ఏప్రిల్ 1 తర్వాత సర్వీసులో చేరిన ఉద్యోగులకు ప్రస్తుతం ఎన్పీఎస్ వర్తిస్తుంది. కేంద్రం ఈ నిర్ణయంతో వీరంతా యూపీఎస్ పరిధిలోకి రానున్నారు. ఈ యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌లో ఏ ఏ ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనాలు అందుతాయి. ఎంత పెన్షన్ వస్తుందనే విషయాలు తెలుసుకుందాం.

### జ్వరానికి క్యాన్సర్ మందులు.. ప్రియుడితో కలిసి భార్య దుర్మార్గం..

దీని వల్ల కనీసం 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు వేతనంలో 50 శాతం పెన్షన్ రానుంది. మిగిలిన వారికి సర్వీసును బట్టి పెన్షన్ వర్తిస్తుంది. కనీస పెన్షన్ రావాలంటే పదేళ్ల సర్వీస్ పూర్తి చేసి ఉండాలి. అలాగే 10 ఏండ్ల కనీస సర్వీసు పూర్తి చేసుకున్న వారికి ఆ మేరకు తగిన పెన్షన్ లభిస్తుంది. ఒకవేళ పెన్షనర్ మరణిస్తే.. చివరిగా డ్రా చేసిన మొత్తంలో 60 శాతాన్ని కుటుంబానికి అందజేస్తారని చెప్పారు. భాగస్వామ్య పెన్షన్ పథకంలో భాగంగా.. నేషనల్ పెన్షన్ సిస్టంలో చేరిన 23 లక్షల మంది ఉద్యోగులకు ఈ కొత్త స్కీం వర్తించనుంది.

### ఎన్‌పీఎస్, యూపీఎస్ చేసుకునే అవకాశం

ఉద్యోగులకు ఎన్‌పీఎస్, యూపీఎస్ మధ్య ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఎన్పీఎస్ లో ఉద్యోగి జమ చేసే చందా ఆధారంగా పెన్షన్ వస్తోంది. అంతకుముందు చందాతో సంబంధం లేకుండా.. వేతనంలో 50 శాతం వరకు పెన్షన్ వచ్చేది. ప్రధాని మోడీ అధ్యక్షతన శనివారం సమావేశమైన కేంద్ర కేబినెట్ యూపీఎస్ విధానానికి ఆమోదం తెలిపింది. ఎన్పీఎస్ చందాదారులంతా యూపీఎస్ లోకి మారొచ్చు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025 ఏప్రిల్ 1) నుంచి యూపీఎస్ అమల్లోకి వస్తుంది.

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం

23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు యూపీఎస్ తో ప్రయోజనం చేకూరుతుందని.. రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో చేరాలని భావిస్తే 90 లక్షల మందికి లాభం కలుగుతుందని కేంద్రం చెబుతుంది. ఉద్యోగులు కొత్తగా తీసుకొస్తున్న యూపీఎస్ ను ఎంచుకుంటే అదనపు భారం పడదు. ప్రస్తుతమున్న 10 శాతం చందానే చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ వాటా 14.5 శాతం నుంచి 18 శాతానికి పెరుగుతుంది.




### ద్రవ్యోల్బణ సూచిక ప్రయోజనాన్ని అందిస్తుంది.

ఇప్పటికే పదవీ విరమణ చేసిన వారికి యూపీఎస్ బకాయిలను చెల్లించడానికి రూ. 800 కోట్లు అదనంగా ఖర్చు అవుతుంది. తన వాటా పెంపు ద్వారా ప్రభుత్వం అదనంగా రూ.6,250 కోట్లను భరించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో చేరితే అదనపు భారాన్ని అవే చెల్లించాల్సి ఉంటుంది. పదవీ విరమణ తర్వాత, గ్రాట్యుటీతో పాటు, ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు నెలవారీ జీతంలో పదోవంతు (జీతం ం డీఏ) ఇవ్వబడుతుంది. ఈ మొత్తం స్థిర పెన్షన్ కంటే తక్కువ కాదు.

## హైడ్రా కూల్చివేతలపై అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు..

మొదటి పేజి తరువాయి

బుల్డోజర్ ఏ టైమ్‌లో వచ్చి ఇంటి మీద పడుతుందో అని కబ్జాదారులు నిద్రలేని రాత్రులు గడుపుతున్న పరిస్థితి..! శభాష్ అంటూ సామాన్య జనం నుంచి సెలబ్రిటీల వరకూ హైడ్రా పనితీరును, రేవంత్ సర్కార్‌ను మెచ్చుకుంటూ ఉండగా.. అంతకుమించి వ్యతిరేకత, విమర్శలు సైతం వస్తూనే ఉన్నాయి. ఇప్పటికే చాలా మంది ప్రజా ప్రతినిధుల నుంచి హైడ్రా తీసేయాలనే డిమాండ్ సైతం వస్తోంది. రోజులో పదుల సంఖ్యలో కట్టడాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తూనే ఉంది. ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి చెందిన మహిళా కాలేజీ సల్కం చెరువు ఆక్రమణలో.. ఓవైసీ ఆస్పత్రి, రిసెర్చ్ సెంటర్ ఓవైసీ, డీఎంఆర్ చెరువులకు దగ్గరలో ఉందని హైడ్రా వీటిపై చర్యలు ఎప్పుడు తీసుకుంటుందనే చర్చ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున నడుస్తోంది. ఈ క్రమంలో మొత్తం హైడ్రా వ్యవహారంపై అసదుద్దీన్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

### వాటి సంగతేంటి..!?

' కొన్ని ప్రభుత్వ భవనాలను ఎఫ్‌టీఎల్‌లో కట్టారు. ప్రభుత్వ భవనాలను కూడా కూల్చేస్తారా? నెక్లెస్‌రోడ్ కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది.. నెక్లెస్‌రోడ్‌ను కూడా తొలగిస్తారా?. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం నాలాపై నిర్మించారు.. జీహెచ్‌ఎంసీ కార్యాలయం పరిస్థితేంటి?. ప్రభుత్వ కార్యాలయాలు చాలా చోట్ల ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయి. గోల్కొండలో ఉన్న చెరువులో గోల్ఫ్ కోర్టు ఉంది. ఆ గోల్ఫ్ కోర్టులో ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు గోల్ఫ్ ఆడుతారు. అక్కడికి వెళ్లి చూడండి.. లేదంటే నేను ఫోటోలు కావాలంటే నేను ఇస్తాను.




ఎఫ్‌టీఎల్ సమస్యపై మేయర్‌ను కలిసి చెప్పాను.. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూస్తాను' అని అసదుద్దీన్ హాట్ కామెంట్స్ చేశారు. మరోవైపు.. 'వక్ఫ్‌కు వ్యతిరేకంగా బీజేపీ బిల్ ప్రవేశ పెడుతుంది. ముస్లింలను లేకుండా చేయాలని బీజేపీ చూస్తోంది. మజీద్?లు, దర్గాల లాగే వక్ఫ్ ఆస్తులు కూడా ప్రభుత్వ ప్రాపర్టీ కాదు. ఎప్పటి నుంచో ఉన్న వక్ఫ్ ప్రాపర్టీలకు డీడ్ ఎలా ఉంటుంది. మక్కా మసీద్‌కు డీడ్ కావాలంటే ఎక్కడ తేవాలి' అని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. శ్రీకృష్ణుడి గీతాబోధన అనుసారమే ఈ అక్రమ నిర్మాణాల కూల్చివేత చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చెరువుల ఆక్రమణదారుల్లో ప్రభుత్వాలను ప్రభావితం చేసేవారున్నారని.. ప్రత్యక్షంగా ప్రభుత్వంలో భాగస్వాములైన వారు కూడా ఉండవచ్చన్నారు. సమాజాన్ని ప్రభావితం చేసేవారు ఉండవచ్చని.. వారెవరిని పట్టించుకోనన్నారు. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా వెనక్కి తగ్గకుండా చెరువులను ఆక్రమించిన వారి భరతం పడతామని రేవంత్ క్లియర్ కట్‌గా చెప్పేశారు. కాగా.. భాగ్యనగరంలో జలవనరులు, ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల చెర నుంచి విడిపించటమే ధ్యేయంగా సాగుతున్న హైడ్రా సంచలనాలకు కేరాఫ్‌గా మారింది. గత నెల రోజులుగా నగర వ్యాప్తంగా పలు ఆక్రమిత స్థలాల్ని కబ్జాసురుల చెర నుంచి విడిపిస్తున్న హైడ్రా ఇప్పటి వరకు జరిగిన పురోగతిపై ఆదివారం రిపోర్ట్ రెడీ చేసింది. భాగ్యనగరంలో మొత్తంగా18 చోట్ల కూల్చివేతలు జరిపినట్లు హైడ్రా తన నివేదికలో స్పష్టం చేసింది. పల్లంరాజు, అక్కినేని నాగార్జున, సునీల్?రెడ్డికి చెందిన నిర్మాణాలు నేలమట్టం చేసినట్లు వివరించింది. కావేరీ సీడ్స్ యజమాని భాస్కర్?రావు, చింతల్ బీఆర్ఎస్ నేత రత్నాకర్?రాజు, ప్రొ కబడ్డీ యజమాని అనుపమకు చెందిన కట్టడాలను కూల్చివేసినట్లు రిపోర్ట్‌లో పేర్కొంది. లోటస్?పాండ్, బంజారాహిల్స్, బీజేఆర్ ?నగర్, గాజులరామారం, మన్సూరాబాద్, అమీర్?పేట్? ఏరియాలలో అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపింది. ఈ క్రమంలో మీడియా మీట్ నిర్వహించిన అసదుద్దీన్ పాత విషయాలన్నీ బయటికి తీశారు.

## తెలంగాణా టీడీపీ కమిటీలు రద్దు చేసిన చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

టిడిపి అభిమానులు ఉన్నారని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా పార్టీ పైన అభిమానంతో పని చేసేవారు ఉన్నారని నేతలతో మాట్లాడారు చంద్రబాబు. ముందు అందరూ సభ్యత్వాలపై ఫోకస్ చేయాలని ముఖ్య నేతలకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానికసంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని చంద్రబాబు పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎవరైతే పార్టీలో ఎక్కువ సభ్యత్వాలు చేస్తారో వారికి పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో టిడిపిని బలోపేతం చేయడం కోసం ఇకపై ప్రతి నెలలో రెండు రోజులు రాష్ట్రానికి వస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. పార్టీలో పనితీరు బాగున్న వారికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. తనకు రెండు రాష్ట్రాలు రెండు కళ్ళలాంటివని, రెండు ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నది తెలుగుదేశం పార్టీ అభిమతమని చంద్రబాబు పేర్కొన్నారు. పార్టీ నుంచి నేతలు వెళ్లిపోయారు కానీ గ్రామాలలో ఇంకా తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉందని చంద్రబాబు చెప్పారు. క్యాడర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నేతలు



సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇక తెలుగుదేశం పార్టీని తెలంగాణలో ముందుకు నడిపించే కొత్త అధ్యక్షుడు ఎంపిక పైన కూడా ఈ సమావేశంలో పార్టీ నేతలతో చర్చించనున్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి గతంలోనే కీలక నిర్ణయాలు తీసుకున్న చంద్రబాబు పాత కమిటీలు మొత్తాన్ని రద్దుచేసి కొత్త కమిటీలను ఏర్పాటు చేయనున్నారు.

### ఏపీలో టీడీపీ క్యాడర్ లా తెలంగాణాలోనూ పని చెయ్యండి .. చంద్రబాబు పిలుపు

ఏపీ తెలంగాణలో ఒకేసారి కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన తెలుగుదేశం శ్రేణులను గుర్తు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీని ప్రజలు కచ్చితంగా ఆదరిస్తారని చంద్రబాబు వెల్లడించారు

## ఏలూరులో తొలిసారి ఆగిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్

మొదటి పేజి తరువాయి

ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖపట్నం- సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ (20708/20707) ఎక్స్‌ప్రెస్ రైలుకు ఏలూరు స్టేషన్‌లో ఒక నిమిషం హాల్టింగ్ సదుపాయాన్ని రైల్వే అధికారులు కల్పించారు. ఏలూరులో నేడు తొలిసారిగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఆగింది. విశాఖ నుంచి సికింద్రాబాద్ , సికింద్రాబాద్ నుంచి విశాఖ వెళ్లే సమయంలో నేటి నుంచి వందే భారత్ రైలుకు ఏలూరులో హాల్ట్ సదుపాయం అందుబాటులో ఉంటుంది. వందే భారత్ రైలుకు ఏలూరులో హాల్టు ఇవ్వడంపై మంత్రి పార్థసారధి, ఎంపీ పుట్టా మహేష్, జిల్లా ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. ఏలూరు స్టేషన్ నుంచి విజయవాడ వరకు వందేమాత ట్రైన్‌లో మంత్రి పార్థ సారథి, ఎంపీ పుట్టా మహేష్, ఎమ్మెల్యేలు ప్రయాణించారు.

### ప్రపంచంలోనే అత్యంత సంపన్న మహిళ..

### సంపద రూ.8 లక్షల కోట్లు

తెలుగు రాష్ట్రాలలో నడిచే వందేభారత్ రైళ్లల్లో ఆక్యుపెన్సీ ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికే సికింద్రాబాద్- విశాఖపట్నం, కాచిగూడ- బెంగళూరు, సికింద్రాబాద్- తిరుపతి మార్గాల్లో వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. వీటికి రైల్వే ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. అయితే సికింద్రాబాద్- విశాఖపట్నం మధ్యన నడిచే వందేభారత్ రైలుకు విజయవాడ- రాజమండ్రి మధ్యలో ఒక్క స్టాప్ కూడా లేదు. దీంతో ఈ ప్రాంత వాసులు ఇబ్బందులు పడేవారు. త్వరగా వెళ్తామని వందేభారత్ రైలు ఎక్కినప్పటికీ స్టాపింగ్ లేకపోవటంతో దూరపు స్టేషన్‌లలో దిగాల్సి వచ్చేది. ప్రయాణికుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న దక్షిణ మధ్య రైల్వే.. ఏలూరులోనూ రైలును ఆపాలని నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి ఏలూరు స్టేషన్‌లో వందేభారత్ ఆగుతుందని తెలియడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 20707 నంబర్‌తో గురువారం మినహా



వారంలో మిగతా ఆరు రోజులు సికింద్రాబాద్ నుంచి ఉదయం 5 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు మధ్యాహ్నం ఒంటి గంట 50 నిమిషాలకు విశాఖ చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైలు ఆరుచోట్ల ఆగుతుంది. ఇంతకు ముందు ఐదు స్టేషన్లు ఉండగా.. ఇప్పుడు ఏలూరు వచ్చి చేరడంతో ఆరుగా మారింది. ఈ రైలు వరంగల్, ఖమ్మం, విజయవాడ జంక్షన్, రాజమండ్రి, సామర్లకోట, ఏలూరు స్టేషన్లలో ఆగుతుంది. ఈ వందేభారత్ ఉదయం 9.49 గంటలకు ఏలూరు స్టేషన్ చేరుకుని, 9.50 గంటలకు బయలుదేరుతుంది. అదే విధంగా విశాఖపట్నం నుంచి 20708 నంబర్‌తో మధ్యాహ్నం 2.35 గంటలకు తిరిగి బయలుదేరనున్న వందేభారత్ రైలు.. సాయంత్రం 5.54 గంటలకు ఏలూరు స్టేషన్‌కు చేరుకుంటుంది. తిరిగి 5.55 గంటలకు ఏలూరు నుంచి బయలుదేరుతుంది.

## కూల్చివేతలపై హైడ్రా రిపోర్ట్..

మొదటి పేజి తరువాయి

కలిసి హైడ్రా శనివారం కూల్చేసింది. అయితే కూల్చివేతలు పూర్తయ్యాక హైకోర్టు స్టే ఇచ్చింది. ఈ ఘటనతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కసారిగా హైడ్రా పేరు మార్మోగిపోయింది.

### 18 కట్టడాలు..



కాగా.. చెరువులు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై రాష్ట్ర ప్రభుత్వానికి హైడ్రా రిపోర్ట్ ఇచ్చింది. భాగ్యనగరంలో మొత్తంగా18 చోట్ల కూల్చివేతలు జరిపినట్లు హైడ్రా తన నివేదికలో స్పష్టం చేసింది. పల్లంరాజు, అక్కినేని నాగార్జున, సునీల్?రెడ్డికి చెందిన నిర్మాణాలు నేలమట్టం చేసినట్లు వివరించింది. కావేరీ సీడ్స్ యజమాని భాస్కర్?రావు, చింతల్ బీఆర్ఎస్ నేత రత్నాకర్?రాజు, ప్రొ కబడ్డీ యజమాని అనుపమకు చెందిన కట్టడాలను కూల్చివేసినట్లు రిపోర్ట్ లో పేర్కొంది. లోటస్?పాండ్, బంజారాహిల్స్, బీజేఆర్?నగర్, గాజులరామారం, మన్సూరాబాద్, అమీర్?పేట్? ఏరియాలలో అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపింది.

## యూ అంటే యూటర్న్.. మోదీ ప్రభుత్వంపై ఖర్గే సెటైర్లు..

మొదటి పేజి తరువాయి

దేశ పురోగతి కోసం కష్టపడి పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులను చూసి గర్వపడుతున్నామన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన యునిఫైడ్ పెన్షన్ స్కీమ్(యుపిఎస్) ఉద్యోగుల సంక్షేమం, సురక్షితమైన భవిష్యత్తు పట్ల తమ ప్రభుత్వ నిబద్ధతను చూపుతుందన్నారు. ఉద్యోగుల భవిష్యత్తుకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరమని ప్రధాని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే స్పందిస్తూ.. ప్రధాని మోదీని టార్గెట్ చేశారు. యూపీఎస్‌లో యూ అంటే మోదీ ప్రభుత్వ యూటర్న్ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి అధికార అహంకారాన్ని జూన్4న దేశ ప్రజలు మట్టుబెట్టారని, అప్పటినుంచి ప్రతి విషయంలో మోదీ ప్రభుత్వం యూటర్న్ తీసుకుంటుందని ఖర్గే విమర్శించారు. ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యుపిఎస్)పథకంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. యూపీఎస్‌లో యూ అంటే మోడీ ప్రభుత్వం యూ టర్న్ అని ఖర్గే వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత విపక్షాలు బలం పుంజుకోవడంతో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తన ప్రధాన నిర్ణయాల నుంచి వెనక్కి తగ్గడం ప్రారంభించిందని ఖర్గే తెలిపారు. జూన్ 4 తర్వాత ప్రధాని దురహంకారానికి జనం అడ్డుకట్ట వేశారన్నారు. తమ నిరసనల ద్వారా మోడీ ప్రభుత్వం దీర్ఘకాలిక మూలధన లాభాలు/సూచికకు సంబంధించి బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయాలను ఉపసంహరించుకోవడం, జాయింట్ పార్లమెంటరీ కమిటీకి వక్ఫ్ బిల్లును పంపడం, డ్రాఫ్ట్ బ్రాడ్‌కాస్టింగ్ బిల్లును ఉపసంహరించుకోవడం, బ్యూరోక్రసీలో పార్శ్వ ప్రవేశాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం వంటి నిర్ణయాలు తీసుకుందన్నారు. ఈ నిరంకుశ ప్రభుత్వం నుంచి 140 కోట్ల మంది భారతీయులను రక్షించడంతోపాటు జవాబుదారీతనాన్ని కొనసాగిస్తామని ఖర్గే ఈ సందర్భంగా తెలిపారు.

# కేజీబీవీ సమస్యల పరిష్కారంకై

## -ఆగస్టు 30న చలో హైదరాబాద్

## -ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి సి రాజు



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** వనపర్తి జిల్లాలోని అమరచింత, ఆత్మకూర్ కేజీబీవీ స్కూల్లో నాన్ టీచింగ్ వర్కర్స్ ను అందరిని పర్మనెంట్ చేయాలని , ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి సిరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అమరచింతలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా నాన్ టీచింగ్ సిబ్బంది జీతాలు పెంచాలని రిటైర్మెంట్ వయసును 65 సంవత్సరాలు చేయాలని, రిటైర్ అయిన వారికి ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని, ఖాళీల సంఖ్య భర్తీ చేయాలని. తదితర డిమాండ్ల పైన ఈ నెల 30వ తేదీన హైదరాబాదులోని ఎస్ పి డి కార్యాలయం వద్ద మహా ధర్నా చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యల పైన వాటి పరిష్కారం కోసం దృష్టి సారించాలని లేదంటే ప్రజా ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు.ఈ డిమాండ్ల సాధన కోసం కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టామని ఈ ధర్నాలో కేజీబీవీ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శోభ, అనురాధ, పద్మ, స్వర్ణ, రోజా, రాజేశ్వరి, గౌతమి బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాడు తెరాస నేడు కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులకు ఏజెన్సీ ప్రాంతల వానరలపై ఉన్న మక్కువ రెవిన్యూ డివిజన్ బస్ డిపో అగ్నిమపాక కేంద్రం పై లేకపోవడం బాధాకరం

## డా .జాడి రామరాజు నేత



ఏటూరునాగారం **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :**రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ 1952 ములుగు నియోజక వర్గంఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు నాటి ఎమ్మెల్యే హన్మాంతరావు నుండి నేటి మంత్రి వరకు గోదావరి పరిహారక ప్రాంత ఏజెన్సీ ప్రాంతం లో నివాస్తున్న ఆదివాసీ దళిత బహుజనవర్గాల ఓట్లు కావాలి మైదాన ప్రాంత నాయకులకు ఈ ప్రాంతానుండి దో సుకోవడానికి ఏజెన్సీ ప్రాంతాలైన ఏటూరునాగారం మంగపేట తడ్వాయి కన్నాయిగూడెం మండలనుండి ప్రహస్తున్నగోదావరి ఇసిక కావాలి కానీ ఈ ప్రాంత రైతులకోసం ప్రయాణికులకు రహన సౌకర్యం కోసం ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజల ఇండ్ల ఆత్మరక్షణ కోసం అగ్నిమాపక కేంద్రం వద్దా అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా జాడి రామరాజునేత అన్నారు అదే విదంగా నాడు ప్రతి పక్షంలో ఇసిక మాపియా పైనా స్పదించిన నాయకులు నేటి మంత్రి ఇప్పుడు ఎందుకు ఇసిక మాపియా పై మాట్లాడతాలేరో చెప్పాలని అన్నారు ఇప్పటికైనా మంత్రి స్పందించి 24 గంటలు ఇసిక లారీల తిరుగడం వలన ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చెయ్యవలసి వస్తున్నందుకు మంత్రిగా ప్రమేయం లేకుంటే మంగపేట వాజేడు వెంకటాపురం ఇసిక క్వారీలను బందు పెట్టించి నిజాయితీ నిరూపించుకొని ప్రయాణికుల ప్రణలు కాపాడాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత అన్నారు ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల మేధావులు పత్రిక మీడియా ఉద్యోగ నిరుద్యోగ ప్రజాసంఘాల నాయకులు ఆలోచించండి నాడు తెరాస నాయకులు ఏటూరునాగారం మంగపేట తడ్వాయి కన్నాయిగూడెం మండలంలోప్రహస్తున్న గోదావరి ఇసిక తీసుకెళ్తే వ్యతిరేకించిన నాయకురాలు నేడు అధికారం వచ్చి మంత్రి అయ్యాక ఎందుకు మాట్లాడతా లేదో ఏజెన్సీ ప్రాంత వాసులు అలోచించి పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెరాస పార్టీ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ తెరాస దోపిడీకి అడ్డు కట్టావేయ్యాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జాడి రామరాజు నేత అన్నారు

# ప్రాజెక్టు కాలువలు ఉన్నా, ఫలితం సున్నా: సిపిఐ



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** అమరచింత మండలం కొంకలోనిపల్లి, పామిరెడ్డిపల్లి గ్రామాలకు సంగం బండ, భూత్పూర్ కాలువలు ఉన్నా, పొలాలకు నీళ్లు రాక భూములు బీళుగా మారాయని సిపిఐ అమరచింత మండల కార్యదర్శి అబ్రహం విమర్శించారు. ఆదివారం కొంకలోని పల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఈ గ్రామాల వరకు కాలువలు తవ్వారన్నారు. కానీ ఇప్పటివరకు నీళ్లు రాలేదని, రైతులు సాగు నీళ్లు లేక కష్టాలు పడుతున్నారన్నారు. కుంకలోనిపల్లి శివారులో రైతులకు 2800 ఎకరాలు, పామిరెడ్డి పల్లెకు 1500 ఎకరాల భూములు ఉన్నాయన్నారు. కాల్వల నీరు వస్తే పుష్కలంగా పంటలు పండి, రైతులు, కూలీలకు చేతినిండా పని దొరుకుతుందన్నారు. కాలువల ద్వారా నీళ్లు ఇవ్వాలని గత ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడైనా ప్రజాప్రతినిధులు స్పందించి కాలువలను బాగుచేసి నీళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ గ్రామాల్లో తాగునీరు, డ్రైన్లు, రోడ్ల సమస్య కూడా ఉందన్నారు. మంచినీటి పైపుల లీకేజీలు ఉన్నాయని, వర్షాకాలంలో నీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందన్నారు.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో నీళ్లు ఇచ్చేదాకా సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కొంకలోనిపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ నాయకులు వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి : దళిత సంఘాల ఐక్యవేదిక డిమాండ్



టీ నర్సాపురం **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం బందంచర్లలో దళిత యువకులపై పెట్టిన అక్రమ కేసులు పోలీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బంధంచర్లలో దళిత సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21న ఎస్సీ వర్గీకరణకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన బందులో హెూటల్ మూసి బందుకు సహకరించాలని కోరిన యువకుడు పవన్ పై హెూటల్ యజమాని దివాకర్ అతని కుటుంబ సభ్యులు కత్తితో దాడి చేసి గాయపరిచిన సంఘటనపై బాదితులకు అండగా నిలబడాల్సిన పోలీసులు బాదితులపైనే అక్రమ కేసులు బనాయించి ఉద్యోగాలు చేసుకుంటున్న, చదువుకుంటున్న యువకులను విచారణ పేరుతో వేదింపులకు గురిచెయ్యడం దారుణమన్నారు. దేశవ్యాప్తంగా అందరూ బందుకు సహకరించారని బందంచర్లలో బందుకు సహకరించకుండా దాడి చేసి హత్యాయత్నం చేస్తే నిందితులకు పోలీసులు సహకరించి కౌంటర్ కేసులు పెట్టించడం అన్యాయమన్నారు. దాడికి గురైన పవన్ కు న్యాయం చేయాలని దళితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని లేని పక్షంలో జిల్లా, రాష్ట్ర దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరగకపోతే కేసులు ఉపసంహరించ కుంటే చలో టి. నరసాపురం పిలుపునిస్తామని పెద్ద ఎత్తున దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామన్నారు. ఉన్నతాధికారులు ఈ సంఘటనపై స్పందించి బాదితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు కల్వకుర్తి నాగేశ్వరావు, లంకపల్లి బాను, దళిత సంఘాల నాయకులు పోర్లపాటు బాబు, మద్ద ఆనంద్, దారా పేర్రాజు, జయపాల్ మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యు టి ఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు



రేపల్లె **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** స్వర్ణోత్సవంలో భాగంగా ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలకు డివిజన్ స్థాయి ఆటలుపోటీలు..యూటీఎఫ్ జెండా ఊపి ప్రారంబిస్తున్నా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మరియు యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవి. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు పాటల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా రేపల్లె ఏబిఆర్ డిగ్రీ,జూనియర్ కాలేజీ ప్రాంగణంలో రేపల్లె ప్రాంతీయ శాఖలు (రేపల్లె,రేపల్లె టౌన్, నిజాంపట్నం, నగరం,చెరుకుపల్లి, భట్టిప్రోలు) మధ్య ఆటల పోటీలు ఆదివారం ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలు కాకుండా సామాజిక కల్చరల్ వివాదాల్లో ఉపాధ్యాయులు భాగస్వామి చేయాలని ఆటలు పోటీలు నిర్వహిస్తున్నాం అన్నారు.ఇక్కడ గెలిచినవారు సెప్టెంబర్ 1వ తేదీన బాపట్లలో జరుగు జిల్లా స్థాయి పోటీల్లో, తర్వాత రాష్ట్రస్థాయి పోటీలు గుంటూరు బిఆర్ స్టేడియంలో జరుగుతాయి వాటిల్లో పాల్గొంటారు అని తెలియజేశారు యుటిఎఫ్ స్వర్ణోత్సవంలో భాగంగా ఉపాధ్యాయులు సృజనాత్మకతను మరియు పోరాటాలే కాకుండా ఆటలు పాటలు సామాజిక ఉల్లాసం కోసం ఈ ఆటలు నిర్వహిస్తున్నామని,నేడు సమాజం పట్ల అంకితభావంతో పనిచేసే ఏకైక ఉపాధ్యాయ సంఘం యు టిఎఫ్ మాత్రమే అని అన్నారు,వివిధ విభాగాల్లో క్రికెట్, వాలీబాల్,షటిల్,చెస్,క్యారమ్స్, రన్నింగ్,వాకింగ్ 400మీ,జావెలింత్రో,షాట్ పుట్,కబడ్డీ పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు కోనేరు.సాయి ప్రసాద్, ఉయ్యూరు.శ్రీనివాసరావు,రేపల్లె మండలం అధ్యక్షులు రాజభూషణం, కార్యదర్శి వి.సుబ్బారావు సీనియర్ నాయకులు జి.రవీంద్ర,లక్ష్మణుడు, రాధాకృష్ణ,కేపీ.నాయుడు పాల్గొన్నారు...


# యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి డ్రగ్స్ ను నిర్మూలిద్దాం.

## డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వేంకటేష్




అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** యువతను మత్తులో ముంచే గంజాయి డ్రగ్స్ ను నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వేంకటేష్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా అమరచింత లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందని, దేశంలో వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేతస్సు నైపుణ్యం అవసరమని దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతమని అలాంటి యువతను మత్తులో ముంచే డ్రగ్స్ గంజాయిని నిర్మూలించడానికి ప్రజాస్వామిక వాదులు మేధావులు యువత ముందుకు రావాలని అన్నారు గంజాయి డ్రగ్స్ నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదామన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి దందా విస్తరిస్తున్నదని ఆడపిల్లల నుండి స్టూడెంట్స్ దాకా రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు ముఖ్యంగా సినీ ప్రముఖులు వ్యాపారవేత్తలు ఈ మత్తు మహమ్మారికి బానిసలు అవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి దొరకడం లేదని డ్రగ్స్ కి బానిసలై మత్తు నుంచి బయటపడలేక ప్రాణాలు తీసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మధ్య తరగతి ప్రజలే లక్ష్యంగా పోలీసుల కన్నుగప్పి అంతర పంటగా గంజాయిని సాగు చేయడం దాన్ని యువతరానికి అలవాటు చేసి ఆ తర్వాత మత్తు పదార్థాలకు బానిసలను చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ శివారులో రసాయనాల తయారీ ముసుగులో మాదకద్రవ్యాల తయారీ గుట్టగా సాగుతుందని వారు తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పోర్టులను ఎయిర్పోర్టులను ప్రైవేట్ పరం చేసిన తర్వాత తమ ఇష్టారాజ్యంగా అక్రమ రవాణా చేస్తున్నారని వారు అన్నారు. అదానికి చెందిన ముద్ర పోర్టులో 3 వేల కోట్ల డ్రగ్స్ పట్టుబడింది కేవలం సంఘటనలు జరిగినప్పుడే ప్రభుత్వాలు అధికార యంత్రాంగం హడావుడి చేస్తున్నారే తప్ప నిరంతరం నిఘా కొరవడిందని ఆరోపించారు. సమాజంలో యువతను కాపాడే బాధ్యత ప్రజాస్వామిక వాదులు మేధావులు అందరూ ఐక్యమై గంజాయి డ్రగ్స్ ను అరికట్టాలి సమాజాన్ని కాపాడుదాం అనే నినాదంతో ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. తమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రాలలో జిల్లాలలో డ్రగ్స్ గంజాయి అరికట్టాలని రానున్న రోజుల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.రాఘవేంద్ర జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ మాజీ నాయకులు జి యస్ గోపి బి.వేంకటేష్ ఎస్ అజయ్ ఆర్ ఎన్ రమేష్ డివైఎఫ్ఐ నాయకులు చంటి చందు కర్ణాకర్ నేపోల్ కుర్మన శ్రీను అజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి అర్బన్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఈటెల రాజేందర్ తో కలిసి పాల్గొన్న రవికుమార్ యాదవ్,,



శేర్లింగంపల్లి మండాల్, **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** దిల్?సుఖ్?నగర్,బృందావన్ ప్రైడ్ బాంక్వెట్ హాల్ లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమ కార్యశాల లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మరియు ఎస్సీ మోర్చ జాతీయ నాయకులు కుమార్, తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశం లో అత్యధికంగా దేశం కోసం ధర్మం కోసం పనిచేసే సిద్ధాంత పరమైన క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు మన భారతీయ జనతా పార్టీ లోనే ఉన్నందుకు మనం గర్వించాలన్నారు, భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త కనీసం 1000 మంది సభ్యులను సమోదు చేయించాలని దేశం మొత్తంలో మన తెలంగాణ నుండి అత్యధిక సభ్యులను నమోదు చేయించి అందరికీ ఆదర్శంగా నిలవాలని, సభ్యత్వ నమోదు కొరకు




8800002024 నంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించాలని ఈ నంబర్ ను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# దుర్గామాత ఆలయంలో 24వ వార్షికోత్సవం సందర్భంగా విశేష పూజలు జరిపించిన ఆలయ వ్యవస్థాపకులూ..



శేర్లింగంపల్లి మండల్, **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** మియాపూర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై వేంచేసి ఉన్న శ్రీ హేమ దుర్గా మాత ఆలయం 24వ వార్షికోత్సవం సందర్భంగా అదివారం ఆలయ వ్యవస్థాపకులు బండి రమేష్, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన దేవి హెూమం నిర్వహించారు. గణపతి పూజ కలశ స్థాపన అమ్మవారికి విశేష పూజలు అర్చనలు అలంకరణలు నైవేద్యం హారతి నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మియాపూర్ మరియు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# విజ్ఞానం,వినోదం విద్యార్థులకు రెండు కళ్ళు




రామడుగు,**ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** విద్యార్థులకు విజ్ఞానం, వినోదం రెండు కళ్ళు లాంటివని సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా హైదరాబాద్ లోని ఐఐటీని విద్యార్థులతో కలిసి ఆదివారం సందర్శించారు. ఐఐటీ ఫిజిక్స్ డిపార్ట్ మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెద్దిగారి మహేష్ ఐఐటీలోని వివిధ విభాగాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఐఐటీ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం వివిధ విభాగాల హెచ్ ఓడీలను కలిసి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్ లలో పలు నమూనాలు, టెలిస్కోప్ ను పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఉన్నత చదువులపై విద్యార్థులకు ఆసక్తి పెంచేందుకు ఈ ఫీల్డ్ ట్రిప్ ను దోహదపడుతుందని కరస్పాండెంట్ పేర్కొన్నారు. విద్యార్థులు స్కూల్ స్థాయిలోని గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ ప్రణీత, సునంద, అంజయ్య, జోసెఫ్ మనోహర్, శ్రీనివాస్, ఐఐటీ స్టూడెంట్స్ కిశోర్ కలిత, సత్యవ్రత లెంక తదితరులు పాల్గొన్నారు.

# పిత్రుస్వామ్య ఆధిపత్యాన్ని దిక్కరిద్దాం.!

# మనువాద భావాజాలానికి వ్యతిరేకంగా పోరాడుదాం..!!

## కామ్రేడ్ కోడిపుంజుల జ్యోతి "పి.ఓ.డబ్ల్యు" జిల్లా అధ్యక్షురాలు....




రామగుండం **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** ఎన్టీపీసీ ఆటోనగర్ లోని ఐఎఫ్టియు కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం పి.ఓ.డబ్ల్యు ఎన్టీపీసీ టౌన్ కమిటీ, ఆధ్వర్యంలో ఆగష్టు 31, సెప్టెంబర్ 1,2వ. తేదీలలో జరిగే రాష్ట్ర 7వ, మహాసభలను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో పి.ఓ.డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి హాజరై మాట్లాడుతూ. స్త్రీలపై జరుగుతున్న అనేక దోపిడీ, వివక్ష, ఆర్థిక, భౌతిక, సామాజిక, దాడులహింస, నిరవధికంగా కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామిక శక్తి లో మహిళల భాగస్వామ్యం వ్యవస్థీకృత విభాగంలో రోజు రోజుకూ తగ్గిపోతుందనీ పలు రంగాల్లో పురుషులతో సమానంగా వేతనాలు పొందడం లేదు పూర్తిస్తాయి ఉద్యోగులుగా నియమించడము లేదు, ఆశా వర్కర్లు గా మధ్యాహ్న భోజన కార్మికులుగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పని చేసే కార్మికులు గా అంగన్వాడీ కార్మికులు గా లక్షలాది మంది మహిళలు పని చేస్తున్నారు వీరికి గౌరవం లేదు స్వచ్ఛంద కార్మికులు అని ముద్ర వేసి కనీస వేతనాలు నిరాకరిస్తున్నారు అని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళకు రక్షణ కరువైందని, లైంగిక వేధింపులు, హత్యలు, హత్యాచారాలు, గృహ హింస మరింత పెరిగాయని, స్త్రీ పురుష సమానత్వం కోసం, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమబాగం కోసం గత అర్ధ శతాబ్దంలో పి.ఓ.డబ్ల్యూ అనేక బహుముఖ పోరాటాలు నిర్వహించిందని, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టాల కోసం, వాటి అమలు కోసం పి.ఓ.డబ్లు బలమైన పోరాటాలు చేసిందని తెలియజేశారు. పేరుకు మహిళలకు 33% శాతం రిజర్వేషన్ పార్లమెంటులో చట్టం చేసినా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక స్త్రీలపై హింస, మతోన్మాదం పెరిగిపోయిందని, మహిళా మల్లాయోధుల పై బిజెపి ఎంపీ "బ్రీజ్ భూషణ్" వేధింపులకు పాల్పడ్డారని, లైంగిక వేధింపుల చట్టం ఉన్నప్పటికీ అతనిపై ఎలాంటి కేసులు నమోదు కాలేదని ఆ చట్ట అమలు కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు, బిల్కిస్ భానుపై సామూహిక హత్యాచారం, హత్యకు పాల్పడిన వారిని విడుదల చేసి పరోక్షంగా బిజెపి పార్టీ సన్మానించిందని విమర్శించారు.మరొకవైపున భారత రాజ్యాంగ విరుద్ధంగా సి.ఎ.ఎ, ఎన్.ఆర్.సి, పౌర చట్టాలను తీసుకువచ్చి మత ఉన్మాదంతో వ్యవహరించిందని, ఒకే దేశం,త ఒకే మతం, ఒకే జాతి పేరుతో భిన్నజాతుల, మతాల సమూహారమైన భారత జాతీయతకు స్ఫూర్తికి భిన్నంగా బిజెపి పార్టీ వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి మహిళలపై మనువాదన్ని ఒక్కొక్కటిగా వారి హక్కులను హరిస్తూ అణిచివేస్తుందని దుయ్యబట్టారు. పితృ స్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూనే నేడు తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అలాగే గత పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు పోరాటాలు రూపొందించుకోవడానికి హైదరాబాద్ లో ఆగష్టు 31, సెప్టెంబర్ 1, 2వ. తేదీలలో "రాష్ట్ర 7వ. మహాసభలను జరుపుకుంటున్నాం కాబట్టి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని మహిళలు మహిళా కూలీలు, మహిళా ఉద్యోగులు, అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కా? చిలుక శంకర్, పి.ఓ.డబ్ల్యు అధ్యక్షురాలు, బి సరోజన, ప్రధాన కార్యదర్శి పి కవిత, నాయకురాల్లు కనుక లక్ష్మి, జ్యోతి, టి. లక్ష్మి,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అర్జీ -1,అర్జీ -2 జిఎం లతో, సంబంధిత అధికారులతో కలిసి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో వీడియో జూ మీటింగ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.....



రామగుండం **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో జూమ్ మీటింగ్ (కాన్ఫరెన్స్ )పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, రామగుండం ఆర్ జి వన్, టూ జి ఎం లు లలిత్ కుమార్, సూర్యనారాయణ లు, మునిసిపల్ వివిధ శాఖల అధికారులు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోడ్స్ , లైటింగ్, డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, మున్సిపల్



అధికారులు టెండర్ అయినా వర్కులను కాంట్రాక్టర్స్ తో త్వరితగతన పనులు పూర్తి చేసెల చూడాలన్నారు. ముస్లిం మైనార్టీ సంబంధించిన కవరేస్తాన్ విషయంలో పెండింగ్ ఉన్నపంలో పూర్తి చేయాలి సింగరేణి ఏరియా పలు కాలనీలలో చిత్తచెదారం లేకుండా క్లీన్ గా ఉంచాలని, డబుల్ బెడ్ రూమ్ కు అర్హుల అయిన వారి జాబితా సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయదారులు అరెస్ట్



రేపల్లె **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** మండలంలోని బేతపూడి గ్రామంలో పల్లెకోన వెళ్లే రహదారిలో నిర్మాణంలో ఉన్న ఆర్ బి కే లో కొందరు వ్యక్తులు గంజాయి విక్రయం చేస్తున్నట్లు సమాచారం రావడంతో బాపట్ల ఎస్పీ తుషార్ డుండి ఆదేశాల మేరకు తమ సిబ్బందితో దాడి చేయగా గంజాయి విక్రయదారులు దొరకడంతో వారిని అదుపులోకి తీసుకున్నామని డిఎస్పి మురళీకృష్ణ తెలియజేశారు ఆదివారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశాలు ఆయన మాట్లాడుతూ తమ పరిధిలో గంజాయి విక్రయాలు చేసిన గంజాయిని ఉపయోగించిన చట్టపరమైన చర్యలు తప్పు అని ఆయన తెలియజేశారు గంజాయి విక్రయదారుల వద్ద నుండి ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు రెండు కేజీల గంజాయి ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుందామన్నారు. నిందితులను అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు నిందితుల్లో 1 పల్లెకు చెందిన ఆళ్ళమూడి సుధాకర్ 2 పులివర్తి రాధాకృష్ణ 3 బేతపూడి గ్రామానికి చెందిన కనపర్తి సుగుణ రావు 4 కలగట్ల భాను ప్రకాష్ (పరారీలో ఉన్నారు) 5 పులివర్తి సుమంత్ 6 పల్లెకు చెందిన సయ్యద్ గోపి రజాక్ 7 కారుమూరు కి చెందిన విచారపు నాగరాజులను అదుపులోకి తీసుకుందాం అన్నారు. పులివర్తి సుమంత్ కలగట్ల భాను ప్రకాష్ లు అరకులోని పాడేరు నుండి తక్కువ రేటుకు గంజాయిని కొనుగోలు చేసి రేపల్లెకు వచ్చి అధిక రేట్లకు కొంతమందికి విక్రయాలు చేయడం వారు మరికొందరికి విక్రయాలు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు . ఈ విషయమై ఎస్పీ తుషార్ డుండి ఆదేశాల మేరకు నిందితులను కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు త్వరలో చాట్ సీట్ ఫైల్ చేస్థా మన్నారు. నిందితులను అదుపులోకి తీసుకునేందుకు పట్టణ సీఐ ఏ మల్లికార్జునరావు ఎస్సై హరిబాబు సిబ్బంది పాల్గొన్నారు

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి.

రేపల్లె **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన లక్ పతి దీధి(లక్షాదికారి అక్క) కార్యక్రమం మహిళలకు ఎంతో మేలు చేస్తుందని టిడిపి నాయకుడు బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడి రామకృష్ణ అన్నారు ఆదివారంమండల కేంద్రమైన నిజాంపట్నం డ్వాక్రా సమైక్య కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి సీనియర్ నాయకుడు మరియు మెరైన్ బోట్లు అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మిడి రామకృష్ణ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, టిడిపి నాయకులు నాయుడు నరసింహమూర్తి, ఖాదర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, జిలాని, రెబ్బాని, కార్యాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య



రేపల్లె **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** మండలంలోని పేటేరు గ్రామంలో నివాసముంటున్న కొలుసు పోతురాజు కుమారుడు కొలుసు సురేష్ ఆదివారం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు దీంతో ఆ ప్రాంతమంతా విషాద ఛాయలు అలముకున్నాయి మృతికి కారణం తెలియ రాలేదు మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ వైద్యశాల లో ఉన్న మార్చురీకి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ...



రామగుండం **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :**అంతర్గాం పాలకుర్తి మండల కేంద్రంలో ప్రతి గ్రామంలో మంచినీటి , విధి దీపాలు, మురికి కాల్వల సమస్యలు తెలుసుకోండి ప్రతి ఒకరు గ్రామ సమస్య తమ సమస్యకు గుర్తించి పరిష్కరించాలని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు మాట్లాడుతూ.ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవానికి అందేలా చూడాలి, రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పేదవారికి అందేలా చూడాలని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ అన్నారు. ఆదివారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం అంతర్గాం పాలకుర్తి మండలాల గ్రామ కార్యదర్శులచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్గాం పాలకుర్తి మండలాల పాఠశాలల అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి సమస్యను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని కార్యదర్శులను కోరారు. ప్రతి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని గ్రామాల పరిశుభ్రత క్లోరినేషన్ మురికి కాలువల పరిశుభ్రత ఎప్పటికప్పుడు చూస్తూ చేయాలని అన్నారు. అలాగే పాలకుర్తి అంతర్గాం లోని 35 గ్రామాల్లో ప్రతి సమస్యను రాతపూర్వకంగా తీసుకువచ్చి ఆయా గ్రామ కార్యదర్శులు క్యాంపు కార్యాలయంలో అందజేయాలని అన్నారు. యువత కోసం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు అందుబాటులోకి చేస్తామని అన్నారు. అలాగే సింగరేణి సంస్థ సహకారంతో సోలార్ దీపాలు గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి చేరేలా కార్యదర్శి చూడాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి ప్రతి ఒక్కరూ గ్రామ సమస్య తమ సమస్యగా గుర్తించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శిలతో పాటు అధికారులు పాల్గొన్నారు.



# యువకుడి ఆత్మహత్య

రేపల్లె **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** మండలంలోని పేటేరు గ్రామంలో నివాసముంటున్న కొలుసు పోతురాజు కుమారుడు కొలుసు సురేష్ ఆదివారం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు దీంతో ఆ ప్రాంతమంతా విషాద ఛాయలు అలముకున్నాయి మృతికి కారణం తెలియ రాలేదు మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ వైద్యశాల లో ఉన్న మార్చురీకి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# ప్రభుత్వ భూమిలో బోర్ వేస్తున్నారని ఫిర్యాదు చేసిన గాని పట్టించుకోని శేర్లింగంపల్లి మండల్ తాసిల్దార్,,



శేరిలింగంపల్లి మండల్, **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ సర్వే నెంబర్:100 లో ప్రైవేటు వ్యక్తులు బోరు వేస్తున్నారని తేదీ 24/8/2024 శనివారం రోజున వాట్స్అప్ ద్వారా శేరిలింగంపల్లి మండలంలోని తాసిల్దార్ వెంక రెడ్డి,కి ఫిర్యాదు చేయడం జరిగింది కానీ తాసిల్దార్ వెంక రెడ్డి, ప్రజల ఫిర్యాదులను పట్టించుకోలేదు కనీసం పరిశీలించను లేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ భూములను పరిరక్షించాలి ఎక్కడైనా చెరువులు కుంటలు ప్రభుత్వ భూములు అన్నాక్రాంతమైతే స్వచ్ఛంద సంస్థలు ఫిర్యాదు చేయగలరని ముఖ్యమంత్రి మరియు మంత్రి పోన్నం ప్రభాకర్, తెలియపరిచరు రోజు మీడియాలో చూస్తున్నాం కానీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నారు కావున స్వచ్ఛంద సంస్థల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని తాసిల్దార్ ప్రభుత్వ భూములను కాపాడగలరని కోరుచున్నాను వెంటనే ప్రశాంత్ నగర్ ప్రభుత్వ భూమిలో వేసిన బోరును సీజ్ చేయగలరని ప్రభుత్వ భూముల్ని కాపాడలని స్థానికులు కోరుతున్నారు..

# 46వ డివిజన్ కాకతీయ నగర్ కు చెందిన యువ నాయకులు ఎన్సీపీ పార్టీలో యువకుల చేరిక....




రామగుండం **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** స్థానిక గోదావరిఖని పట్టణంలోని ఎన్సీపీ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు ఆధ్వర్యంలో ...రామగుండం కార్పోరేషన్ 46వ. డివిజన్ కాకతీయ నగర్ కు చెందిన యువ నాయకులు మొలుగూరి మహేష్ ఎన్సీపీ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ముఖ్య అతిథిగా హాజరై మొగులూరి మహేష్, తన అనుచరులకు ఎన్సీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ. " ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన కల యువకులకు ఎన్సీపీ పార్టీ ఆహ్వానం పలుకుతుందని, భవిష్యత్తులో మంచి పదవులు లభిస్తాయని, యువ నాయకులకు కార్పోరేషన్ ఎన్నికలలో కార్పోరేటర్లుగా పోటీ చేయడానికి అవకాశాలు లభిస్తాయని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, ముజాహిద్ లు పాల్గొనగా, కాకతీయ నగర్ కు చెందిన యువ నాయకులు మొలుగూరి మహేష్, జిల్లాల అక్షయ్, ఒంటేరు మనోజ్, ఆరెపల్లి కౌషిక్, యండి.యూసుఫ్, ఇసకపల్లి వస్తిత్, ఆరెపల్లి రమేష్, దుర్గం సంజయ్ తదితరులు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.

# నూతన సీఐ, ఎస్సై లకు స్వాగతం పలికిన దండోరా నాయకులు




నార్పల, **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య, నూతన ఎస్సై సాగర్ లకు ఆదివారం దండోరా నాయకులు గడ్డంనాగేపల్లి హనుమంతు, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... మండలం లో శాంతి భద్రత లకు పరిరక్షణ కోసం పోలీస్ శాఖకు ఎల్లపుడు సహకరిస్తామని వారు తెలిపారు. కార్యక్రమం లో దండోరా నాయకులు గొల్లపల్లి వీరప్ప, నడిమిదొడ్డి ప్రసాదు, కేశేపల్లి పెద్ద వీరనాగప్ప, కేసేపల్లి రాజు, కేసేపల్లి రామకృష్ణ, తుంపెర రామకృష్ణ, గడ్డం నాగ పల్లి రామచంద్రయ్య నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గూగూడు సాయి నార్పల మండల కమిటీ నాయకులు కడపల కాటమయ్య, కడపల శివయ్య, సాయి హర్ష తదితరులు పాల్గొన్నారు.

# లక్ పతి దీదీ పధకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలి:సర్పంచ్ రమణీ



రాజవొమ్మంగి,**ఆగస్టు 25 జనం రిపోర్టర్ :**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎం ఆదినారాయణ అధ్యక్షతన ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన లక్ పతి దీదీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ లక్ పతి దీదీ పథకం ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తూ మహిళాభ్యుదయానికి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు ఈకార్యక్రమంలో వెలుగు కార్యాలయ సిబ్బంది,డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రౌడీ షీటర్లకి కౌన్సిలింగ్ సింగనమల సీఐ కౌలుట్లయ్య



నార్పల **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** అనంతపురం జిల్లా ఆదేశాల మేరకు సింగనమల సర్కిల్ సిఐ కౌలుట్లయ్య మరియు నార్పల ఎస్ ఐ సాగర్ సిబ్బంది తో కలిసి సింగనమల మండలం నార్పల మండలం లో జరగబోయే వినాయక ఉత్సవాలకు ోలీసు వారి అనుమతులు తప్పనిసరి గా తీసుకోవాలని సింగనమల సీఐ పేర్కొన్నారు అనంతరం సింగనమల సిఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మండల కేంద్రం లో పిఎస్ నందు రౌడీ షీటర్స్ కు కౌన్సిలింగ్ ఇచ్చారు ఎవరైనా గొడవలు గాని అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలానే చుట్టుపక్కల గ్రామస్తులు గాని నార్పల మండల కేంద్రంలో కానీ వినాయక ఉత్సవాలు జరపడం కోసం ముందస్తు భాగంగా సంబంధింత పోలీస్ స్టేషన్ లో అనుమతులు తీసుకోవాలని సింగనమల సీఐ కౌలుట్లయ్య పేర్కొన్నారు మరియు మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల దురుసుగా ఎవరైనా ప్రవర్తిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందజేయాలన్నారు ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి తమ సేవలను అందిస్తామని అన్నారు అలానే ఎవరైనా పేకాట అక్రమ మద్యం గుట్కాలు గంజాయి విక్రయించడం లాంటివి ఎక్కడైనా జరుగుతున్న పోలీసు వారికి సమాచారము ఇవ్వవలసినదిగా తెలిపారు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# రాష్ట్రపతి గ్యాలంటరీ మెడల్ కి ఎన్నికైన ఒకే ఒక్కడు హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య స్వగ్రామం మిర్జాగూడ లో ఘనంగా సన్మానం చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** రాష్ట్రపతి గ్యాలంటరీ మెడల్ కి ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యకి తన స్వగ్రామం ఐన మిర్జాగూడ గ్రామం లో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పెద్దలు, యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ యాదయ్య తన ప్రాణాలను లెక్క చెయ్యకుండా విధి నిర్వహణలో దొంగలను పట్టుకొన్న విషయాన్ని గుర్తుచేస్తూ యాదయ్యకు సేవలు అభినందనియం అన్నారు పోలీసు శాఖలో ఇలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారు అని గుర్తు చేశారు తన ధైర్య సాహసాలను మెచ్చుకోవాలి అన్నారు, మిర్జాగూడ గ్రామం నుండి ఏకంగా రాష్ట్రపతి శౌర్య పతాకానికి ఎన్నిక కావడం నా నియోజకవర్గం నుండి ఎన్నికైనందుకు చాలా గర్వపడుతున్నాను. ఈ కార్యక్రమం లో టీ పీసీసీ ప్రచార జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం ,మాజీ మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి గ్రామం లోని మాజీ సర్పంచ్ లు,మాజీ ఉప సర్పంచ్ లు,ప్రభుత్వ ఉద్యోగులు,పెద్దలు మహిళలు,యువకులు,మండల నాయకులు అగిరెడ్డి దేవర వెంకట రెడ్డి,అనంత్ రెడ్డి,వైభవ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎన్టీపీసీ ఐదు టస్కర్ జాతీయ అవార్డులను కైవసం....




రామగుండం **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** ఎక్సలెన్స్‌లో రామగుండం ఎన్టీపీసీ ఐదు టస్కర్ జాతీయ అవార్డులను కైవసం చేసుకుంది రామగుండం ఎన్టీపీసీ ఐదు ప్రతిష్టాత్మకమైన టస్కర్ జాతీయ అవార్డులతో సత్కరించింది, వివిధ డొమైన్‌లలో శ్రేష్ఠతకు తన నిబద్ధతను ప్రదర్శిస్తూ: గోల్డ్ అవార్డులు: 1. గ్రామీణ క్రీడల ప్రమోషన్‌లో శ్రేష్ఠత2. సామాజిక అవగాహన ప్రకటన చిత్రం 3 ఎచ్ అర్ - వైవిధ్యం చేర్చడం కాంస్య అవార్డులు: 1. పీపుల్-ఓరియెంటెడ్ ప్రాక్టీసెస్ - ఎచ్ అర్ 2. సి ఎస్ ఆర్ - ఇన్నోవేషన్ ఈ అవార్డులను రామగుండం ఎన్టీపీసీ తరపున హెచ్ఆర్ సీనియర్ అసిస్టెంట్ ఆఫీసర్ శ్రీమతి ప్రజ్ఞాన్ ప్రియదర్శిని, కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి రూపాలి రంజన్ సగర్వంగా అందుకున్నారు. ఆగస్టు 24, 2024న కోజికోడ్‌లోని తాజ్ గేట్‌వేలో జరిగిన కార్యక్రమంలో పి డబ్ల్యూడి,టూరిజం మంత్రి పి ఎ మహమ్మద్ రియాస్ ఈ సన్మానాలను అందించారు.

# అక్రమ ఇసుకపై ఉక్కుపాదం..



నార్పల, **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** అక్రమంగా తరలిస్తున్న ఇసుక పై సీఐ కౌలుట్లయ్య ఉక్కుపాదం మోపారు. శింగనమల సర్కిల్ పరిధిలో గార్లదిన్నె, శింగనమల మండలాల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను సీఐ పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్లను గార్లదిన్నె, నార్పల పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి సీజ్ చేశారు. ఇసుక అక్రమంగా తరలిస్తే ఉపేక్షించే లేదని హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలు పాటించాలని సీఐ కౌలుట్లయ్య తెలిపారు.

# ప్రపంచాన్ని గెలిచిన ఎర్రంశెట్టి సిస్టర్స్....




విజయవాడ **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** ఏషియన్ టైక్వాండో ఛాంపియన్షిప్ విజేతలుగా ఇండియాకు చెందిన ఎర్రం శెట్టి శృతి బంగారు పతకం సాధించగా, ఎర్రం శెట్టి జశ్విత వెండి పతకం సాధించి టైక్వాండో వినీల ఆకాశంలో భారతదేశ జెండాను రెపరెపలాడించారు. ఏషియన్ టైక్వాండో ఛాంపియన్షిప్ 2024 టైక్వాండో పోటీలను మూడు రోజులపాటు విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలలో 13 సంవత్సరాల బి కేటగిరీలో బాలిక విభాగంలో 45 కేజీల విభాగంలో విజయవాడకు చెందిన ఎర్రంశెట్టి శృతి గోల్డ్ మెడల్, ఎర్రంశెట్టి జశ్విత సిల్వర్ మెడల్ సాధించారు, అనంతరం జరిగిన కార్యక్రమంలో, ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్, డాన్ డెల్టాన్ చేతుల మీదుగా మెడల్ స్వీకరించారు, ఎర్రం శెట్టి సిస్టర్స్ అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించడం పట్ల టైక్వాడ్ కార్యదర్శి డి వి ప్రసాద్ అభినందించారు. అనంతరం ఇంటర్నేషనల్ టైక్వాండో ఇండియా గ్రౌండ్ మాస్టర్ డివి రమణయ్య ఆ చిన్నారుల ఇద్దరినీ అభినందించారు. ఎర్రం శెట్టి సిస్టర్ తండ్రి న్యాయవాది రాజా కూడా గతంలో టైక్వాండో లో జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించడం గమనార్హం..

# పేకాట రాయుళ్ళ అరెస్ట్



వేటపాలెం, **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** మండలంలోని పొట్టి సుబ్బయ్య పాలెం గ్రామంలో పేకాట నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో రైడ్ నిర్వహించడం జరిగిందని వేటపాలెం ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. ఈ రైడ్ లో 6గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని, వారి వద్ద నుండి రూ 3,200/- స్వాధీనం చేసుకున్నట్లు తెలియచేశారు. ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు పాల్పడవద్దని, అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

# సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పత్సమట్ల సుబ్బరాజును ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట,**ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** స్థానిక గోకవరం రోడ్డులో గల కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నిర్వహిస్తున్న టెట్,,ండీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ కు సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పత్సమట్ల సుబ్బరాజు విచ్చేసి డీఎస్సీ అభ్యర్థులకు ఈరోజు ఇంగ్లీష్ ఫ్యాకల్టీ వివరిస్తూ బోధన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆయనను ఘనంగా సత్కరించి అభినందించారు. సుబ్బరాజు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ ఉచిత కోచింగ్ సెంటర్ బోధన ఇవ్వడానికి నన్ను ఎమ్మెల్యే పిలవడం వెంటనే వచ్చి ఈ మహత్తర కార్యక్రమంలో పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇంతటి మహాకార్యాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యేని ఈ సందర్భంగా అభినందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, గోకేడ రాంబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్, బాలాజీ, పుర్రె సూరన్న, సురేషు, గద్దె మారుతి,పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్లోని సమస్యలను పరిష్కరించాలి

## అమరచింత ప్రభుత్వ బాలురు వసతి గృహాన్ని సందర్శించిన పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :**సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.హాస్టల్ చుట్టుపక్కల కాంపౌండ్ వాల్ లేనందున పశువులు మేకలు హాస్టల్లోకి ప్రవేశిస్తున్నాయని విద్యార్థులకు ఇబ్బందులకు కలుగుతున్నాయనిఆరోపించారు. అన్నారు.విద్యార్థులకు సబ్బుల బిల్లులు రాలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. విద్యార్థులతో కలసి వెంకటేష్ ఉదయం విద్యార్థులతో భోజనం చేశారు. విద్యార్థులకు నోట్ బుక్స్ షూస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు జనార్దన్,రాకేష్,శివ,అనిల్,రాము తదితరులు పాల్గొన్నారు.



# చినుకు పడితే..ప్రయాణం నరకమే...

చొప్పదండి /రామడుగు,ఆగస్టు 25 జనం రిపోర్టర్ : రామడుగు మండలంలోని రహదారులన్నీ చినుకు పడితే చాలు బురద మయంగా మారి ప్రయాణికులకు నరకయాతనగా తయార య్యాయి .ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్ల పరిస్థితులు అద్వాన్నంగా తయారైన అటు అధికారులు కానీ..ఇటు పాలకులు..గాని పట్టించుకున్న దాఖలాలు కనబడటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. మండలంలో ఏ రోడ్డు చూసిన ఏమున్నది గర్వకారణమనట్లు పరిస్థితి తయారయింది.. ప్రధాన రహదారులు సైతం పెద్ద పెద్ద గుంతలు పడి చిరు జల్లులకే చెరువులను తలపించే విధంగా తయారవుతున్నాయి.. గోపాల్రావుపేట కరీంనగర్ ప్రధాన రహదారి అధ్వానంగా తయారై%శీ%ది. అలాగే గోపాల్ రావు పేట నుంచి బూరుగుపల్లికి వెళ్లి రహదారి ఇంకా అద్వానంగా తయారై నరక ప్రయంగా మారింది.. అంతేకాకుండా గ్రామాల్లో అంతర్గత రోడ్ల పరిస్థితి కూడా దీనస్థితిలో ఉన్నాయి..అడుగు తీసి అడుగు పెట్టలేని పరిస్థితి... మండలంలోని పలు గ్రామాల్లో దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది.. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నట్లు చూస్తున్నారు... ప్రస్తుతం ప్రజాప్రతినిధులు అందరు మాజీలు కావడంతో అధికారులకు ఆడింది ఆట పాడింది పాటగా మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు... రహదారులు పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనాలు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని ప్రజలు ఆగ్రహాన్ని వెళ్లగకుతున్నారు.. రోడ్లు ఎట్లుంటే మాకు ఏమి అన్నట్లు అధికారుల తీరు ఉండడంతో మండల ప్రజలు గుర్రుగా ఉన్నారు. దీనిపై ప్రజలు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన కనీసం పట్టించుకునే నాధుడే కరువయ్యాడనే విమర్శలు వెలివెత్తుతున్నాయి.ఇకనైనా అధికారులు నిద్రమత్తు మాని రోడ్ల దుస్థితిపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు..



# కరెంటు బకాయిలు చెల్లించి వృత్తిదారులను ఆదుకోవాలి



కరీంనగర్,ఆగస్టు 25 జనం రిపోర్టర్ : జోగులాంబ - గద్వాల్ జిల్లా ఐజ మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు సి.నర్సిములు అధ్యక్షతన,ఆదివారం ఏర్పాటు చేసిన మండల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య, పేపర్ నర్సిములు, నాగేష్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో రజక వృత్తిదారుల విద్యుత్ బకాయిల కోసం 100 కోట్లు కేటాయించగా నేటికీ బకాయిలు చెల్లించకపోవడంతో కరెంటు బిల్లులు తడిసిమోపెడు కావడంతో అధికారులు వృత్తిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.జిల్లా ఉపాధ్యక్షులు సి.నర్సిములు మాట్లాడుతూ కేటాయించిన 150 కోట్లలో విద్యుత్ బకాయిలకు 100 కోట్లు పోగా 50 కోట్లు సంక్షేమానికి కేటాయించడం దురదృష్టకరమన్నారు. బడ్జెట్ కేటాయింపు పేపర్లకే పరిమితమైతున్నదని ఒక్క పైసా రజకులకు అందడం లేదన్నారు.141 మున్సిపాలిటీలకు 2 కోట్ల చొప్పున 282 కోట్లు కేటాయింగా పనులకు మాత్రం నోచుకోలేదని వారున్నారు.మండల సమావేశంలో తిమ్మప్ప, తిరుమలేష్, పరమేష్ ,శివన్న, తాండ్రపాడు శివ,తిరుమలేష్,బందన్న , శివకుమార్,రవికుమార్, వెంకటరాముడు,రామకృష్ణ,బందన్న పచ్చర్ల,రంగస్వామి ,వీరన్న ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేదశ్రీ పాప బారసాల సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ







పొదిలి ఆగస్టు 25 జనం రిపోర్టర్ : ప్రకాశం జిల్లా కొనకనమెట్ల మండలం పెద్దారకట్లకు చెందిన మిషన్ బాలచంద్రుడు మరియు దేవి దంపతుల కుమార్తె వేదశ్రీ ఈ పాప బారసాల సందర్భంగా పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో 50 మందికి భోజనం పంపిణీ చేయడం జరిగింది ఈ భోజనాన్ని ఫౌండేషన్ కి అందించిన వేదశ్రీ నానమ్మ తిరుపతమ్మ తాతయ్య కేశయ్య చందు, అంకురమ్మ, వెంకటేష్ గార్లకు భోజన అందుకున్న నిరుపేదలు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే వేదశ్రీ పాప నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకొన్నారు

# మంజునాథ కళ్యాణ మండపం నిర్వాహకుల సహకారంతో నిరుపేదలకు భోజనం పంపిణీ







పొదిలి ఆగస్టు 25 జనం రిపోర్టర్ : దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ కలెక్షన్ స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే ఈ ఫుడ్ కలెక్షన్ లో భాగంగా శ్రీ మంజునాథ కళ్యాణ మండపం పొదిలి చిన్న బస్టాండ్ లో ఉంది ఈ కళ్యాణ మండపం నిర్వాహకులు ఒక శుభకార్యంలో మిగిలిన భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యులకు అందడం జరిగింది ఈ భోజనాన్ని పొదిలి కాలేజ్ రోడ్డులో తిరుగుతున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది దీని సందర్భంగా వివాహాది శుభకార్యాలయాలలో మిగిలిన భోజనాన్ని ఏం చేయాలో అర్థం కాక పడేస్తుంటాము ఇలా పడేసే క్రమంలో మన ఫౌండేషన్ ని గుర్తుపెట్టుకోండి 8500009928 ఈ నెంబర్కు సంప్రదించినట్లయితే మిగిలిన భోజనాన్ని వృధా పడేయకుండా ఇటువంటి నిరుపేదలకు మీ పేరుమీద పంపిణీ చేస్తాము వీళ్ళ ఆశీర్వాదం కూడా మీకు అందేలా చూస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, బ్రహ్మారెడ్డి, నరసింహారావు, రాధా, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# సెయింట్ ఆన్స్ విద్యార్థికి జె.యన్.టి.యు(కె) అప్రిసియేషన్ అవార్డు



చీరాల, ఆగస్టు 25 జనం రిపోర్టర్ : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థి సయ్యద్ ఖాజావలికి జె.యన్.టి.యు(కె) వారిచే అప్రిసియేషన్ అవార్డు ఫర్ ఫర్ఫార్మ్ ఇన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అవార్డు పొందినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు,కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలియజేశారు. ఇటీవల జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటి, కాకినాడ వారు (జె.యన్.టి. యు.కె) ఫార్మేషన్ డే సందర్భంగా, ప్రకటించిన అవార్డులలో కళాశాల చెందిన యం.బి.ఎ. విద్యార్థి సయ్యద్ ఖాజావలికి అప్రిసియేషన్ అవార్డు ఫర్ పర్ఫార్మ్ను ఇన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అవార్డును ప్రదానం చేసి నట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీశ్ బాబు తెలిపారు. సయ్యద్ ఖాజావలి ఇటీవల పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలలో జరిగిన జాతీయ జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో, వివిధ విభాగాలలో రెండు బంగారు, రెండు వెండిమెడల్స్ ను సాధించి, అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు, భారత దేశం తరపున యూరప్ లో పాల్గొనేందుకు, ఎంపికైన సందర్భంగా, ఈ అవా ర్డును ప్రదానం చేసినట్లు, కళాశాల వ్యాయామ ఉపాధ్యాయు

# యువతను చిత్తు చేస్తున్న "మత్తు"

-పుస్తకాలు ఉండాల్సిన చేతుల్లో బీర్..బ్రాండీ...సీసాలు

-మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాలు,సిగరెట్ బీడీలతో చిందులేస్తున్న యువత

-స్వార్థానికి ఎగబడి సామాజిక స్ఫూర్తికి తిలోదకాలిస్తున్న విద్యావంతులు,సంపన్నులు, పాలకులు కూడా..


-మరి...మానవాభివృద్ధి సాకారం అయ్యేది ఎలా?

-వడ్డేపల్లి మల్లేష



కరీంనగర్,ఆగస్టు 25 జనం రిపోర్టర్ : దేశంలో రాజనీతిజ్ఞత కొరవడి క్షుద్ర,శవ,అవకాశవాద రాజకీయాలు కొనసాగుతున్న ఈ తరుణంలో ప్రజా ప్రయోజనాల కంటే వ్యక్తిగత స్వార్థమే ముఖ్యం కావడం అధికారంలో కొనసాగిన నాడు వారి అనుచర గణానికి లేదా పెట్టుబడి సంపన్నదారులకు దోచిపెట్టడం ఇవ్వాలా రివాజుగా మారిపోయింది .అంతేకాదు అనారోగ్యకరము, హానికరం, సమాజానికి చీ డ పురుగు వంటివి కొన్ని సామాజిక రుగ్మతలనీ మేధావులు బుద్ధి జీవులు సామాజికవేత్తలు ముఖ్యంగా వైద్య నిపుణులు హెచ్చరించినప్పుడు పాలకులు ఆ వైపుగా దృష్టి సారించకుండా ఉండి తమ ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రయత్నం చేస్తారు. కానీ ప్రమాదాలు జరిగి పెద్ద మొత్తంలో విపత్తులు ఏర్పడినప్పుడు జాతీయ సమస్యగా మారినప్పుడు దేశంలో సర్వత్ర ఆందోళనతో ప్రజా వ్యతిరేక ఉద్యమాలు తీవ్ర రూపం దాల్చినప్పుడు మాత్రమే పాలకులు కొంత ఆలోచన చేస్తారు కానీ అది తాత్కాలికమే. సంఘటన వరకు మాత్రమే ఆలోచన చేయడం సరైనది కాదు మౌలికంగా దేశంలో నిరంతరము సందర్భం గా జరుగుతున్నటువంటి అనేక ప్రమాదాలు, దుస్ సంఘటనలు విపత్తులకు కారణాలను అన్వేషించకుండా మొక్కుబడిగా వ్యవహరించే ఏ పాలనా వ్యవస్థ అయినా ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు. ఇంత స్పష్టమైనటువంటి ఆదేశాలు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక విధులలో స్పష్టంగా రాయబడి ఉన్నప్పటికీ అంతేకాదు రాజ్యాంగ పీఠికలో స్పష్టం చేయబడినప్పటికీ పేద వర్గాలు తమ ప్రయోజనాలను కోల్పోతుంటే సంపన్న పెట్టుబడిదారీ పారిశ్రామిక వర్గాలు మాత్రం తమ లాభాపేక్షను సా కారం చేసుకుంటున్న పరిస్థితులను మనం గమనించవచ్చు. ముఖ్యంగా కరోనా కాలంలో ఎక్కడ చూసినా ఆర్థిక అరాచకతము సంక్షోభము పెచ్చు మీరిన సందర్భంలో కూడా కార్పొరేట్ శక్తుల యొక్క ఆదాయం రెట్టింపు కావడాన్ని వీధి వ్యాపారులు వలస జీవులు చిరు వ్యాపారులు దారిద్రరేఖ దిగువన ఉన్న వాళ్ళ యొక్క ఆదాయము సగానికి సగం పడిపోవడాన్నీ గమనిస్తే ఈ మోసాన్ని, వివక్షతను , స్వార్థాన్ని, అవకాశవాద రాజకీయాలను మనం అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. పాలకుల యొక్క దైనందిన నేరాలు అవకాశవాద రాజకీయాలలో ముఖ్యంగా యువత విద్యార్థులు పేద వర్గాలను ఉపయోగించుకునే తీరును మనం గమనించాల్సిన అవసరం చాలా ఉంది. ఆరోగ్యానికి హానికరమనీ తెలిసి కూడా మద్యాన్ని ప్రభుత్వం అనుమతించి చట్టబద్ధంగా అమలు చేయడం సిగ్గుచేటు కాదా ?మధ్యము మత్తు పదార్థాలు క్లబ్బులు పబ్బులు ఈవెంట్లు, అశ్లీల ప్రదర్శనలు ధూమపానం వంటి వాటిని సమాజానికి ప్రభుత్వమే కానుకగా ఇస్తున్నటువంటి దుర్మార్గపు విధానాన్ని ఎండగట్టకపోతే పాలకులు మరింత రెచ్చిపోతారు. దాని పర్యవసానమే పుస్తకాలపై శ్రద్ధతో అధ్యయనం చేసి సామాజిక బాధ్యతను భుజానికి మోసి భవిష్యత్తు కోసం పాకులాడవలసిన విద్యార్థులు యువత చేతుల్లో మద్యపానం సిగరెట్లు బీడీలు బ్రాండీ విస్కీ సీసాలు దర్శనమిస్తున్నాయంటే ఇది పాలకులు చేసిన ప్రజా ద్రోహం కాదా ?

## సామాజిక స్ఫూర్తికి తిలోదకాలిస్తున్న వైనం



పేద వర్గాలు శ్రామికులు, కార్మికులు, రైతులు చిరు వ్యాపారులు వలస కార్మికులు నిత్యం పని మీద ధ్యాసతో ఉత్పత్తిలో భాగస్వాములవుతున్న కారణంగా ఇతర సామాజిక కార్యక్రమాలలో పాల్గొనలేకపోవచ్చును కానీ వారు పోషిస్తున్న పాత్ర అనితర సాధ్యమైనది అని చెప్పక తప్పదు . ఇక ఉద్యోగులు వ్యాపారస్తులు కొంత పరిధిలో స్వార్థ చింతనతో పనిచేస్తున్న వారే ఇక రాజకీయ నాయకుల గురించి చెప్పనలవి కానీ దుర్మార్గపు అరాచకాలకు పాల్పడుతున్న తీరు వర్ణనాతీతం. భూ కబ్జాలు, ఆక్రమణలు , అక్రమ వ్యాపారాలు,అవినీతి, పేదవర్గాలపైన దాడులతో సంపదను పోగు చేసుకోవడం వంటి అరాచకాలకు పాల్పడుతున్న వారే వారికి సేవా దృక్పథం కానీ ప్రజల ప్రయోజనాలు కానీ అంతగా రుచించవు. అలాంటి పరిస్థితులలో విద్యావంతులు, యువత ,మేధావులు, బుద్ధి జీవులు కనీసం సామాజిక స్ఫూర్తితో బాధ్యతను భుజానికి ఎత్తుకోవాల్సిన అవసరం ఉన్నది కానీ ఇక్కడ కూడా యువతను నిర్వీర్యం చేసే క్రమంలో ప్రభుత్వం యొక్క విభజన విధానాలు సమాజానికి యువతకు ద్రోహం చేసే విధంగా ఉన్న తీరు అందరికీ తెలిసిందే.ప్రధానమంత్రి సొంత రాష్ట్రంలో మద్యపానం గత 60 సంవత్సరాలకు ముందే నిషేధించబడినప్పటికీ ఇటీవల రెండు మూడు రాష్ట్రాలు తమ స్వయం నిర్ణయాధికారంతో ప్రజల ప్రయోజనాల రీత్యా మద్యపానం నిషేధించిన సందర్భంలో మిగతా రాష్ట్రాలలో ఎందుకు ప్రధానమంత్రి చొరవ తీసుకోవడం లేదు? దేశవ్యాప్తంగా ప్రజల ప్రయోజనాలను తాకట్టుపెట్టే దుర్మార్గపు ఆలోచనకు భిన్నంగా సేవా దృక్పథంతో ఆరోగ్యవంతమైన భారతాన్ని నిర్మించడం పాలకుల యొక్క బాధ్యత కాదా? అలాంటి పరిస్థితిలో విద్యావంతులు యువత నిర్మాణ సేవా రంగాలలో తల దూర్చే బదులుగా స్వార్థ చింతనకు ఒడిగట్టి, మద్యం మత్తులో ధూమపానం ముసుగులో విలువైన కాలాన్ని కోల్పోతున్న విషయం మనందరికీ తెలుసు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలు ఏ రకంగా అప్రయోజకులవుతున్నారో సంఘద్రోహులుగా ముద్ర పడుతున్నారో అర్థం చేసుకోవాల్సిన అవసరం చాలా ఉన్నది. బాధ్యత మరిచిన యువత విద్యావంతులు సంపన్న వర్గాలకు చెందిన వారికి సామాజిక స్పృహ లేని కారణంగా ప్రజల యొక్క ప్రయోజనాలను అంతగా పెద్దగా ఆశించరు అందువల్ల ఆ వర్గాల యొక్క పాత్ర కూడా సమాజ నిర్మాణంలో లేకపోవడం విచారకరం . అలాంటి స్థితిలో కొన్ని పేద వర్గాలు శ్రామిక శక్తులు బుద్ధి జీవుల్లో కొందరు మానవ పౌరహక్కుల కార్యకర్తలు సామాజిక చింతన కలిగినటువంటి వాళ్లు మాత్రమే దేశ ప్రయో జనాలను కాపాడడం కోసం బుద్ధి జీవులను కలుపుకుపోయే ప్రయత్నం జరుగుతున్నప్పటికీ కల్పిస్తున్నటువంటి ఆటంకాలే ఎదురైన సందర్భంలో నిబద్ధతగా ప్రజల కోసం దేశ ప్రయోజనాల కోసం పనిచేస్తారని గ్యారెంటీ ఇవ్వగలమా ?చదువుకొని విద్యాభ్యాసంలో ముందుండి దేశ సేవలో లీనమై ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచు కోవలసినటువంటి యువత విద్యార్థులు మద్యం మత్తు ఊపులో ఊరేగుతున్నప్పుడు , దానికి తగిన వాతావరణాన్ని ప్రోత్సాహాన్ని పాలకులు కల్పిస్తున్నప్పుడు తల్లిదండ్రులు మాత్రం ఏ రకంగా అడ్డుకోగలరు అనేది నేడు సమాజం ఎదుర్కొంటున్న ప్రశ్న. పిల్లలను తమ అదుపులో ఉంచుకోవడానికి అవకాశం లేని పరిస్థితులు తల్లిదండ్రుల ముందు ఉంచబడ్డప్పుడు, ప్రభుత్వపరంగా అదుపు నియంత్రణ నిషేధము చట్టబద్ధంగా లేకుండా ప్రభుత్వ ఆదాయ వనరు గానే వీటిని భావించినప్పుడు , దొంగలు దొంగలు కలిసి ఊర్లను పంచుకున్న మాదిరిగా పారిశ్రామిక, సంపన్న, పాలకవర్గాలు ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి జలగల్లా పీల్చుతున్నప్పుడు ఆరోగ్య భారతావని ఎలా అవతరిస్తుంది ? మద్యం ధూమపానం ఇతరత్రా మత్తు పదార్థాలు డగ్స్ కారణంగా క్యాన్సర్ హార్ట్ ఎటాక్ కిడ్నీస్ ఫెయిల్యూర్ తోపాటు అనేక భయంకరమైన రోగాలు సోకుతాయని తెలిసి కూడా అదుపు చేయకపోవడం లో ఉన్న రహస్యం ఏమిటి ?అదే మూసలో యువత పెడదారిన పోతూ తాత్కాలిక ప్రలోభాలకు తలడిల్లి బానిసలుగా మారుతున్న తరుణంలో చట్టాలు ఉక్కు పాదంమోపడంతో పాటు,యువతలో నిబద్ధతను పెంపొందించడం ,పాలకులు తమ బాధ్యతను గుర్తించేలాగా ప్రజా పోరాటాలు నిర్వహించడం, అనర్థాలకు వంత పాడుతూ కాంట్రాక్టులను నిర్వహిస్తూ క్లబ్బులు పబ్బులు ఈవెంట్లను ప్రజల ముందుంచి వాళ్ళ ఆలోచన సరళిని దిగజార్చేటువంటి ప్రైవేటు వ్యక్తులను తరిమి కొట్టకుండా ఈ దేశంలో సాంస్కృతిక విప్లవం సాధ్యం కాదు. ఈ ఆలోచనను ప్రజలందరికీ పంచడం, విద్యావంతులు బుద్ధి జీవులలో సేవా దృక్పథాన్ని పెంపొందించడం, తాత్కాలిక ప్రయోజనాలకు పాకులాడకుండా సామాజిక స్పృహను దేశవ్యాప్తంగా విస్తృతం చేయడం, పాలకులను సందర్భచితంగా ప్రశ్నించడం, ఉద్యమ రూపంలో దేశవ్యాప్తంగా ఆచరణలోకి వచ్చే విధంగా ప్రతిఘటనను తీవ్రతరం చేయడం వంటి అనేక అంశాలు చోటు చేసుకున్నప్పుడు మాత్రమే అవమాన, అనారోగ్య, అచేత నత్వంతో, అమానవీయ పరిస్థితుల్లో జీవిస్తున్నటువంటి ఈ వర్గాలకు మేలుకొలుపు సాధ్యమవుతుంది. పాలకులు కూడా ప్రజల ఆకాంక్షలను అమలు చేయడానికి కనీస జీవన ప్రమాణాలను అందుకునే విధంగా ఆదాయ వనరులను పెంపొందించి ఉపాధి మార్గాలను అన్వేషించినప్పుడు మాత్రమే మానవాభివృద్ధి సాధ్యమవుతుంది .మానవాభివృద్ధికి భిన్నమైనది ఏది కూడా దేశంలో వాంఛనీయం కాదు.

# మందకృష్ణ మాదిగని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పుట్ట రవి మాదిగ






హసన్ పర్తి మండలం ఆగస్టు 25 జనం రిపోర్టర్ : మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట రవి మాదిగ అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం సుదీర్ఘమైన పోరాటం 30 సంవత్సరాలు ఈ దేశంలో కుల సంఘ ఉద్యమం నడిపించిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ తీసుకున్న నిర్ణయానికి ఉభయతెలుగు రాష్ట్రాలు వివిధ రకాల ఉద్యమ రూపకల్పన సామాజిక న్యాయం కోసం ఎస్సీ 59 కులాలకు సమాన న్యాయం జరగాలని డాక్టర్ బాబాసాహెబ్అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు స్ఫూర్తితో ముందుకు నడిపి అప్పుడు ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలతో చర్చలు జరిపి ప్రభుత్వాలపైన ప్రజాస్వామ్య ఉద్యమాన్ని నడిపిన మంద కృష్ణ మాదిగదే ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ కోసం ఇచ్చిన మాటకు నిలబడి సుప్రీంకోర్టు ద్వారా సాధించి పెట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ కి మాదిగలు ఎమ్మార్పీస్ ఉద్యమం ఎప్పుడు కూడా రుణపడి ఉంటది బిజెపి రాష్ట్ర జిల్లా గ్రామ మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను ఎస్సీ వర్గీకరణ అనుగుణంగానే నియామకాలు జరిగించాలని ప్రభుత్వానికి పిలుపునిస్తున్నాం

# ఆకట్టుకున్న వేంకటేశ్వర స్వామి గానామృతము కోలాట ప్రదర్శనలు



రాజవొమ్మంగి,ఆగస్టు 25 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ కృష్ణుడు ఆలయం వద్ద సోమవారం కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం శ్రీ కృష్ణుడు ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతము,కోలాట ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కె సూరిబాబు,బివిఎస్ఎన్ గుప్తా, స్థానిక ప్రజాప్రతినిధులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సీ.ఎం.ఆర్.ఎఫ్ చొప్పదండి గంగాధర



చొప్పదండి/ గంగాధర,ఆగస్టు 25 జనం రిపోర్టర్ : గంగాధర పట్టణ కేంద్రంలోని ప్రజాకార్యాలయం లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదివారం రోజున గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందగా వారికి అయినటువంటి ఖర్చులకు సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి చెందిన మొత్తం 311 మంది లబ్ధి దారులకు 63,39,500.00 (అరవై మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందలు) విలువ గల సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ...ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వేణు గౌడ్ కుటుంబాని పరామర్శించిన చైర్మన్ మొయినుద్దీన్



హసన్ పర్తి మండలం ఆగస్టు 25 జనం రిపోర్టర్ : గ్రేటర్ వరంగల్ పరిధి అయిదవ డివిజన్ లోని రెడ్డి కాలనీలో ,విజీ 24 న్యూస్ ఛానల్ చైర్మన్ ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ ప్రధాన కార్యదర్శి కాసగాని వేణు గౌడ్, తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు (కీర్తిశేషులు) కాసగాని సమ్మయ్య గౌడ్, 32 సంవత్సరాల క్రితం అనారోగ్యం చేత మృతి చెందారు. కాగా బాధిత కుటుంబ సభ్యులను ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ చైర్మన్ ఎండి మోహినిద్దీన్, మృతిచెందిన కాసగాని సమ్మయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన వెంట ఎన్ హెచ్ డబ్ల్యూ ఈ ఓ సభ్యులు.ఈ ఖాదర్ పాషా, గోవర్ధన్, బంధువులు తదితరులు ఉన్నారు.

# సీనియర్స్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బొంతు రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక



జీలుగుమిల్లి **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం సీనియర్స్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బొంతు రామకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక బొంతు రామకృష్ణ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రం జీలుగుమిల్లిలో సీనియర్స్ ప్రెస్ క్లబ్ సమావేశం జెట్టి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీనియర్స్ ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా పాలడుగుల రామకృష్ణ (ఏ బి ఎన్), మొడియం ప్రసాద్ (ప్రైమ్-09), అధ్యక్షులుగా బొంతు రామకృష్ణ (సూర్య), ఉపాధ్యక్షులుగా జెట్టి రామకృష్ణ (వార్త) కార్యదర్శిగా చిట్టి బొమ్మ శ్రీనివాసరావు ( బి ఆర్ కె న్యూస్), సహాయ కార్యదర్శిగా క్రొవ్విడి నాగేంద్ర ప్రసాద్ (ఏలూరు టైమ్స్), కోశాధికారిగా బొ లగాని సత్తిబాబు (ఏసిటీ), సభ్యులుగా తెల్లం హేమంత్ రాజులు ( ఆర్-టివి), కొప్పుల కృష్ణమోహన్ (రాజ్ న్యూస్), కడిమి సాయి ( ప్రభా న్యూస్) ఎన్నికైయ్యారు.

# వికారాబాద్ పట్టణ ప్రజలపై పట్టింపులు లేని వికారాబాద్ మున్సిపల్ అధికారులు..!!

## రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చి వికారాబాద్ ప్రజలపై ప్రేమను చాటుకున్న భారతీయ జనతా పార్టీ..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** వికారాబాద్ పట్టణంలో బుస్స శ్రీకాంత్ఆధ్వర్యంలో అస్సాం బేకరీ నుండి ఆర్యవైశ్య కళ్యాణ మండపంవరకు డ్యామేజ్ అయిన రోడ్డును గత సంవత్సరం నుండి మున్సిపల్ అధికారులకు వందలసార్లు కంప్లైంట్ చేసిన పట్టించు కోకుండా ఉండటంతో ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కంకర ఇసుక సిమెంట్ కలిపి మెటీరియల్ కేసి ఒక ట్రాక్టర్లో నింపుకొని మొత్తం అన్ని గుంతలు పూరించడం జరిగింది, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరిచి మిగిలిన రోడ్డు కూడా వేస్తారని, మున్సిపల్ సమస్యలను పరిష్కారం చేయాలని కనువిప్పు కలిగేలా భారతీయ జనతా పార్టీ వికారాబాద్ ప్రజల పట్ల గౌరవ నిబద్ధతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి, నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, జిల్లా నాయకులు పోకల సతీష్, బుస్స శ్రీకాంత్, మా శారద హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్, టౌన్ ప్రెసిడెంట్ నరోత్తం రెడ్డి, మాజీ టౌన్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, శరణరెడ్డి యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురుమల్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరికలు....



కరీంనగర్, **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** కరీంనగర్ పట్టణంలోని 45వ డివిజన్ గాంధీ రోడ్ లో చేరికల కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .కార్యక్రమంలో పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దండు వరలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వరలక్ష్మి తో పాటు డివిజన్ మహిళలు,యువత మొత్తం చాలా మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దండు మధు,మరియు 32 వ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మహాదేవుని భార్గవి,విజయ్,చెప్యాల రాజిరెడ్డి,గాలి రమేష్ యాదవ్,బింగి తార,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ వీరత్వాన్ని చాటి చెప్పిన శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్..!!

## విగ్రహాన్నిఆవిష్కరించిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** మోమిన్ పేట్ మండల పరిధిలోని మేకవనం పల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గౌరవ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు" ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి , మోమిన్ పెట్ బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సంగారెడ్డి ,మోమిన్ పేట్ట్ మండల మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపీటీసీ లు శరణారెడ్డి, భారీ సంఖ్యలో గ్రామ యువజన సంఘం యువకులు ,బీజేపీ యువ మోర్చా నాయకులు ఆశిరెడ్డి ,మాజీ బీజేపీ మండల అధ్యక్షులు బుజంగా రెడ్డి ,విగ్రహనికి స్థల దాత రామచంద్ర రెడ్డి ,వెంకట్ రెడ్డి గారు ,గ్రామ యువ సింహాలు ,గ్రామ పెద్దలు ,గ్రామ ప్రజలు ,ఉద్యోగస్తులు ,వ్యాపార వేత్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుజాత విద్య నికేతన్ ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

## ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాం కర్ణ



హసన్ పర్తి మండలం **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** వరంగల్ నగర పరిధిలోని 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల యందు కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగినవి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై వేడుకలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని యొక్క అవతారాల్లో శ్రీకృష్ణ అవతారం 8వదని ధర్మ సంరక్షణ అర్థం అధర్మాన్ని నిర్మూలించి దుష్ట శిక్షణకు శిష్ట రక్షణకు ఆవిర్భవించిన అవతారము అని భగవంతుడు ఈ అవతారంలో ఎన్నో లీలలు మహిమలను ప్రదర్శించాడని మహాభారత యుద్ధంలో అర్జునుడికి కర్తవ్యం ఉపదేశం చేసిన భగవద్గీత జీవన యానానికి ఆచరణాత్మకమైన గ్రంథమని జ్ఞాన కర్మ భక్తి మొదలవి యుగముల ద్వారా మానవ జీవితాన్ని ఉద్ధరించుకోవడానికి మరియు సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను ప్రదర్శించడానికి నిదర్శనమని ఈ భగవద్గీత అన్ని శాస్త్రములకెల్లా గొప్ప శాస్త్రము అని అందుకు భారతీయులందరూ భగవద్గీతను పారాయణం చేయాలని విద్యార్థులు శ్రీకృష్ణ గోపికల వేషధారణతో చక్కగా అలంకరించుకొని ఈ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషదాయకమని తెలిపినారు పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము కృష్ణాష్టమి వేడుకలు మన పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తున్నామని కేవలం చదువు కాకుండా మన ప్రాచీన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలను భావితరాలకు అందజేస్తూ కొంత ఆధ్యాత్మిక చింతనను విద్యార్థుల్లో కలిగిస్తూ ప్రశాంత జీవన విధానానికి పునాదిగా అనేక కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహిస్తూ విద్యార్థుల యొక్క సృజనాత్మకతను వెలికి తీసి వారి సర్వోతో ముఖాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపినారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు చివరగా పుట్టి కొట్టే పండుగను విద్యార్థులు తల్లిదండ్రుల యొక్క కేరింతలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జూపాక నాగరాజు,వెంకట్,ఈ ప్రవీణ్,పి వెంకటేశ్వర్లు, అచ్యుత్ రెడ్డి, వై అరుణ,సిహెచ్ సంధ్య, జి సంధ్య, సిహెచ్ సుచిత్ర, టి మౌనిక, దేవిక,ప్రవళిక,అఖిల భవాని, తదితరులు పాల్గొన్నారు



# ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ముఖ్య కర్యకర్తల సమావేశం.



రామగుండం **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :**.ఆదివారం గోదావరిఖని తిలక్ నగర్ ఐఎఫ్టియు కార్యలయం కామ్రేడ్ సి ఎచ్. ఐలయ్య అధ్యక్షతన జరిగింది.ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కె. విశ్వనాధ్ ముఖ్య అతిధి గా హాజరై ప్రసంగించారు. సెప్టెంబర్ 1,2 తేదీలలో మహారాష్ట్ర లోని పూణే నగరం న జరుగుతున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు 8వ. జాయతీయ మహాసభలకు సింగరేణిలోని సంఘటీత, అసంఘటీత కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్మికవర్గ హక్కుల పోరాటాల రూపకల్పన జరుగుతుంది అని అన్నారు. ఈరోజు భారత కార్మిక వర్గం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయి, ఒక్కొక్క హక్కును హరించివేస్తున్నాయి, నల్ల చట్టలను అమలుచేస్తున్నాయి. హక్కులరక్షణ కోసం పోరాటమే మార్గం అన్నారు. ఈ సమావేశంలో నాయకులు బి. యాకయ్య, ఇస్మాయిలు, రత్నకుమార్, బంగారు కృష్ణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# "ఆకుల"కు తెలుగు వైభవం కవితా పురస్కారం

నార్పల, **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** భారతీయ తెలుగు రచయితల సమాఖ్య, ఎంవీ కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రచయితల జాతీయ మహా సభల సందర్భంగా జాతీయ స్థాయి శతాధిక తెలుగు కవిసమ్మేళనం లో ఆకుల రఘురామయ్యకు తెలుగు వైభవం జాతీయ కవితా పురస్కారాన్ని అందజేశారు. చిత్తూరు నందు గల తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం లో తెలుగు వైభవం, జాతీయస్థాయి శతాధిక తెలుగు కవి సమ్మేళన కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా (25/08/2024)నిర్వహించారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన ప్రముఖ సినీ రచయిత, సాహితీవేత్త ఆకుల చిన్నికృష్ణ మాట్లాడుతూ వివిధ ప్రాంతాలకు,విభిన్న రంగాలకు చెందిన స్ఫూర్తి ప్రదాతలైన మహనీయులను, మహామహులను కవితా కుసుమాలతో అర్చిస్తూ జ్ఞాపకాల పొరల్లో అనే స్మృతి కవితా సంపుటాన్ని ఆకుల రఘురామయ్య ఇటీవలే ప్రచురణ చేశారన్నారు. తెలుగు రచయితల జాతీయ మహా సభల సందర్భాన్ని పురస్కరించుకొని ఆకుల రఘురామయ్యకు తెలుగు వైభవం జాతీయ పురస్కారాన్ని ఇవ్వడం ఎంతో సముచితమన్నారు.ఈ జ్ఞాపకాల పొరల్లో స్మృతి కవిత్వం సదాస్మరణీయం, చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా దుశ్శాలువా, ప్రశంసాపత్రం, కవిత పురస్కా రాన్ని ఆకుల చిన్ని కృష్ణ, తెలంగాణ శాసనమండలి సభ్యులు, సాహితీవేత్త, గాయకులు గోరేటి వెంకన్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు డాక్టర్ జి. సుబ్రహ్మణ్యంశర్మ చేతుల మీదుగా ఆకుల రఘురామయ్య అందుకున్నారు. భారతీయ తెలుగు రచయితల సమాఖ్య జాతీయ అధ్యక్షులు డాక్టర్ సి. నారాయణస్వామి సభాధ్యక్షులుగా ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.ఈ సమ్మేళనం ను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ లో నమోదు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు ఎం.వి థామస్, చంద్రగిరి శాసనసభ్యులు పులవర్తి నాని, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు , పలమనేరు శాసనసభ్యులు యన్.అమర్నాథ్ రెడ్డి, చిత్తూరు లోక్ సభ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు లతో పాటు కవులు, రచయితలు,కళాకారులు సేవా సంస్థల నిర్వాహకులు మొదలైన వారు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం....!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** మిత్రుడు అనారోగ్యంతో మరణించినప్పటికీ మృతుని కుటుంబ సభ్యులకు తమ వంతు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వికారాబాద్ మండలంలోని జైదు పల్లి గ్రామానికి చెందిన పి అనిల్ కుమార్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శు క్రవారం మృతి చెందారు. సోషల్ వెల్ఫేర్ స్కూల్ పరిగి 2000-2001 సంవత్సరం 10వ తరగతి మిత్రులు మృతి చెందిన స్నేహితుడు అనిల్ కుమార్ చిన్ననాటి జ్ఞాపకాలు స్మరించుకుంటూ తోటి మిత్రులతో కలిసి ఆ కుటుంబానికి 60వేల 8వందల రూపాయలను ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.భవిష్యత్తులో అనిల్ కుమార్ కుటుంబ సభ్యులకు ఇబ్బందులు కలగకుండా తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామని మృతుని భార్యకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.


# "ఆకుల"కు తెలుగు వైభవం కవితా పురస్కారం



నార్పల, **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** భారతీయ తెలుగు రచయితల సమాఖ్య, ఎంవీ కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రచయితల జాతీయ మహా సభల సందర్భంగా జాతీయ స్థాయి శతాధిక తెలుగు కవిసమ్మేళనం లో ఆకుల రఘురామయ్యకు తెలుగు వైభవం జాతీయ కవితా పురస్కారాన్ని అందజేశారు. చిత్తూరు నందు గల తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం లో తెలుగు వైభవం, జాతీయస్థాయి శతాధిక తెలుగు కవి సమ్మేళన కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా (25/08/2024)నిర్వహించారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన ప్రముఖ సినీ రచయిత, సాహితీవేత్త ఆకుల చిన్నికృష్ణ మాట్లాడుతూ వివిధ ప్రాంతాలకు,విభిన్న రంగాలకు చెందిన స్ఫూర్తి ప్రదాతలైన మహనీయులను, మహామహులను కవితా కుసుమాలతో అర్చిస్తూ జ్ఞాపకాల పొరల్లో అనే స్మృతి కవితా సంపుటాన్ని ఆకుల రఘురామయ్య ఇటీవలే ప్రచురణ చేశారన్నారు. తెలుగు రచయితల జాతీయ మహా సభల సందర్భాన్ని పురస్కరించుకొని ఆకుల రఘురామయ్యకు తెలుగు వైభవం జాతీయ పురస్కారాన్ని ఇవ్వడం ఎంతో సముచితమన్నారు.ఈ జ్ఞాపకాల పొరల్లో స్మృతి కవిత్వం సదాస్మరణీయం, చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా దుశ్శాలువా, ప్రశంసాపత్రం, కవిత పురస్కా రాన్ని ఆకుల చిన్ని కృష్ణ, తెలంగాణ శాసనమండలి సభ్యులు, సాహితీవేత్త, గాయకులు గోరేటి వెంకన్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు డాక్టర్ జి. సుబ్రహ్మణ్యంశర్మ చేతుల మీదుగా ఆకుల రఘురామయ్య అందుకున్నారు. భారతీయ తెలుగు రచయితల సమాఖ్య జాతీయ అధ్యక్షులు డాక్టర్ సి. నారాయణస్వామి సభాధ్యక్షులుగా ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.ఈ సమ్మేళనం ను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ లో నమోదు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు ఎం.వి థామస్, చంద్రగిరి శాసనసభ్యులు పులవర్తి నాని, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు , పలమనేరు శాసనసభ్యులు యన్.అమర్నాథ్ రెడ్డి, చిత్తూరు లోక్ సభ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు లతో పాటు కవులు, రచయితలు,కళాకారులు సేవా సంస్థల నిర్వాహకులు మొదలైన వారు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే శిరీషా దేవిని ఘనంగా సన్మానించిన బిసి కులాల ఐక్య వేదిక నాయకులు



రాజవొమ్మంగి,**ఆగస్టు 25 జనం రిపోర్టర్ :**అల్లూరి జిల్లా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి నివాసం వద్ద 93 బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మాకిరెడ్డి,భాస్కర్ గణేష్ బాబు బృందం ఆదివారం ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భాస్కర్ గణేష్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే శిరీష దేవి అతి చిన్న వయసులో ఎమ్మెల్యేగా గెలుపొందారని తెలుపుతూ ఎమ్మెల్యేగా నెగ్గిన అతి కొద్ది కాలంలోనే వారు చేస్తున్న సేవా కార్యక్రమాలైన గిరిజన ప్రజలు ఇబ్బంది పడకూడదని ఆసుపత్రులకు ఇన్వేటర్స్ బ్యాటరీలను పంపిణీ చేయటం గొప్ప కార్యమని,సొంత నియోజకవర్గం ప్రజలు ఎవరు ఇబ్బంది పడకూడదని అంబులెన్స్ ఏర్పాట్లు తదితర ప్రజా సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో 93 బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి నక్క కిషోర్, బీసీ నాయకులు వనమూడి రాజు, తంగెళ్ళ మోహన్, రంపచోడవరం టిడిపి నాయకులు పెంటపాటి మోహన్, సిద్ధా వెంకన్న దొర, సరే అది బాపిరాజు, నూరు, గణేష్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

# జీవన ఉపోదుల కార్యక్రమాలు




నార్పల, **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** కుల్లాయస్వామి మండల సమాఖ్య పరిధిలో ఈ రోజు లక్ పతి దిది లైవ్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం మహారాష్ట్ర లో గౌరవనీయులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారుప్రారంభించడం జరిగింది లక్ష రూ కంటే ఆదాయంతక్కువగా ఉన్నా సభ్యులు ను గుర్తించి వారికి కావలసిన జీవనోపాదుల కార్యక్రమా లు ఎంపిక చేసుకోవాలి అని తెలపడం జరిగింది గుర్తించినా సబ్యుల ను లక్షా అధికారులు చేయడం లక్ష్యం కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏ పి యమ్ తిప్పమ్మా సీసీ లు రామకృష్ణ రామచంద్ర మండల సమాఖ్య అధ్యక్షరాలు పర్వీనా యమ్ యన్ ఏ కోటేశ్వర మ్మ వివో ఏ లక్ పతి దిది సభ్యులు హాజరు కావడం జరిగింది5 మంది సభ్యులు కు మరియు ఉత్తమ వివో ఏ శారద జై నార్పల వారికిఉత్తమ లక్ పతి దిది ప్రసంశ పత్రాల ను ఇవ్వడం జరిగింది



# పాత పెన్షన్ పునరుద్ధరణే ఏకైక పరిష్కారం - టి యస్ యూటీఎఫ్.

## టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వెంకటరత్నం..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** సిపిఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ విధానం మసిపూసి మారేడుకాయ చేయడమేనని, దానిని అంగీకరించేది లేదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి యస్ యు టి ఎఫ్ స్పష్టం చేసింది. 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50% పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60% ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవటం పైగా ఐచ్ఛికం అని పేర్కొనటంలోనే అసలు మోసం ఉందన్నారు. ఒక్క రూపాయి చందా చెల్లించకుండానే సర్వీసును బట్టి 50% పెన్షను ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్లిందేనని టిఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సీ హెచ్ వెంకట్ రత్నం డిమాండ్ చేశారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు



హసన్ పర్తి మండలం **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన తోట పోశయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకొని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రామానికి వెళ్లి పోశయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు తంగళ్ల పల్లి తిరుపతి, బీసీ సెల్ అధ్యక్షులు నక్క రవి, కుక్కముడి కుమార్, మాజీ వార్డ్ నెంబర్ మల్లాడి తిరుపతి రెడ్డి, మల్లాడి లింగారెడ్డి, మైనార్టీ అధ్యక్షులు అన్వర్, చందరాజు సంతోష్, యూతు అధ్యక్షులు బైరి సునీల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బంజారాల బతుకమ్మ తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్న నడిగడ్డ తండా వాసులు ..




శేరిలింగంపల్లి మండల్. **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** మియాపూర్ డివిజన్ పరిధిలోనీ నడిగడ్డ తాండ గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన తీజ్ ఉత్సవాల పండుగ కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్ మోహన్ సింగ్, తేజ్ పండుగను ఉద్దేశించి మాట్లాడుతూ 100 ఏండ్ల చరిత్రగల తీజ్ పండుగ రాను రాను మరింత ఆదరణ పెరుగుతుంది. సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా తమ పండుగలను ఎంతో ఘనంగా జరుపుకుంటారు,పండుగ సందర్భంగా తమ బంధువులందరిని ఆహ్వానించి బంజారా సాంప్రదాయ నృత్యాలతో తీజ్ పండుగను నిర్వహిస్తారు. ఆరాధ్య దైవమైన, శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ యాడి,ఆశీస్సులతో పవిత్రమైన పూజ చేస్తూ పండుగలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు.వ్రతం బంజారా యువతీలు ఆనందోత్సాహాలతో చేసుకునే పండుగ. వ్రతాన్ని పెళ్లి కాని యువతులు అత్యంత వైభవంగా శ్రావణమాసంలో మొదలు పెట్టి 9 రోజులపాటు ఘనంగా గా నిర్వహిస్తారు. అడవి నుంచి తెచ్చిన స్వచ్ఛమైన పుట్ట మట్టిని గోధుమలు చల్లి 9 రోజులు నీరు పోస్తూ మొలకలు వచ్చిన తరువాత మొక్కల బుట్ట తో నీళ్లు ఉన్న చెరువులో బంజారా ఆడపిల్లలు నృత్యాలు చేస్తూ నీళ్లు పోస్తారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులు గా ఎమ్మెల్యే గాంధీ, మరియు బీజేపీ రాష్ట్ర నాయకుడు రవి కుమార్ యాదవ్, పాల్గొన్నారు,వీరితో పాటు కార్యనిర్వాహకులు తాంద్ర కుమార్,యం రమేష్, పల్లె మురళి, ఎ ఐ బి ఎస్ ఎస్ రంగా రెడ్డి జిల్లా కార్యదర్శి ఇస్లావత్ దశరత్ నాయక్, హన్మా నాయక్, శ్రీరాం నాయక్, శంకర్ నాయక్ కృష్ణ నాయక్ లక్పతి, రెడ్యానాయక్, శ్రీను, మోతిరం, రత్నం, బాలు నాయక్, స్వామి నాయక్, సోమ్లా, మాన్య,,రవీందర్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు..

# వైరల్ జ్వరాలకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి



బుట్టాయిగూడెం **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం బూసరాజుపల్లి గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు వైరల్ జ్వరాలకు గురై బుట్టాయిగూడెం ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పూసం శ్రీవల్లి (9వ తరగతి), కాకి హవిలా (9వ తరగతి), ముప్పిడి మాధురి(9వ తరగతి), కాకడ జాయ్ శ్రీ(7 వ తరగతి), జ్యోష్ణ (6వ తరగతి)విద్యార్థులను ఆదివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు బన్నె వినోద్ మాట్లాడుతూ వైరల్ జ్వరాలకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ డాక్టర్ ని కోరడం జరిగిందన్నారు. డాక్టర్ సానుకూలంగా స్పందించి మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. పాఠశాల విద్యార్థులకు ఫీవర్స్ వచ్చాయని గురువారం తెలిసినప్పటికీ రక్త పరీక్షలు చేయించి వైద్యం అందించడంలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియపరచడంలో పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించందని మండి పడ్డారు. పాఠశాల విద్యార్థులకు ఒక్కసారిగా వైరల్ ఫీవర్స్ వచ్చాయని సోషల్ మీడియాలో ప్రచారం అయినప్పుడు హఠాత్తుగా శనివారం పాఠశాలకు ఐటీడీఏ పిఓ, డిడి, వైద్యాధికారులు పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి శనివారం సాయంత్రం బుట్టాయిగూడెం ప్రభుత్వ హాస్పిటల్లో జాయిన్ చేయడం జరిగిందన్నారు. వీరి పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందన్నారు. కొంతమంది విద్యార్థులను తమ తల్లిదండ్రులు ఇళ్లకు తీసుకెళ్ళిపోయారన్నారు. విద్యార్థులకు వైద్యం అందించే విషయంలో పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించందన్నారు. కావున భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పాఠశాలలో వైరల్ ఫీవర్స్ అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పి డి ఎస్ యు కమిటీ సభ్యులు తెల్లం కార్తీక్, మొట్టుం సిద్ధు, ఇరాప కార్తీక్, తుర్రం సందీప్, గురుగుంట్ల లచ్చిరెడ్డి పాల్గొన్నారు.



## అమెరికాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పర్యటన



హైదరాబాద్: అమెరికాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ, గూగుల్ ప్రధాన కార్యాలయం, జొయిటిస్ కంపెనీని సీఎం సందర్శించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, హెల్త్ కేర్ రంగాల్లో పరస్పర సహకారంపై స్టాన్ ఫోర్డ్ సెంటర్ ఫర్ బయోడిజైన్ సీనియర్ ప్రతినిధులతో రేవంత్ రెడ్డి బృందం చర్చించింది. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకొచ్చింది. హెల్త్ కేర్ రంగంలో భాగస్వామ్యం, కొత్తగా ఏర్పాటు చేయనున్న లైఫ్ సైన్సెస్, స్కిల్ యూనివర్సిటీలకు మద్దతుతో పాటు.. రాష్ట్రంలో కేంద్రం ఏర్పాటు చేయాలని స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ అధికారులను రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై గూగుల్ ప్రతినిధులతో మాట్లాడారు. హైదరాబాద్‌లో తమ కెపాబులిటీ సెంటర్‌ను సెప్టెంబరులో విస్తరించనున్నట్లు జంతు ఆరోగ్య సంస్థ జొయిటిస్ ప్రకటించింది. కొత్త ఆవిష్కరణల అభివృద్ధితో తెలంగాణ దేశంలో ముందు వరుసలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న లైఫ్ సైన్సెస్, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులు.. ప్రభుత్వానికి లేఖ సమర్పించారు. వైద్య పరికరాల పరిశ్రమ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న చొరవ.. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని స్టాన్ ఫోర్డ్ ప్రతినిధులు అనురాగ్ మైరాల్, జోష్ మేకొవర్ పేర్కొన్నారు. కొత్త సంస్కరణలతో తెలంగాణ భారత్‌లో ముందు వరుసలో ఉందని సీఎం రేవంత్ రెడ్డి వారికి వివరించారు. స్టాన్ ఫోర్డ్ వంటి గ్లోబల్ లీడర్ల భాగస్వామ్యంతో హెల్త్ కేర్ రంగంలో అవసరమైన ఆధునిక నైపుణ్యం, పరిజ్ఞానాన్ని తెలంగాణ యువత అందించాలనే లక్ష్యంతో ఉన్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, స్టాన్ ఫోర్డ్ భాగస్వామ్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా హెల్త్ కేర్ రంగానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ శాటిలైట్ సెంటర్ ఏర్పాటును పరిశీలించాలని కోరారు. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్, వివిధ శాఖల ఉన్నతాధికారులు కూడా చర్చల్లో పాల్గొన్నారు

## పంచాయితీల నిధుల విషయంలో డిప్యూటీ సీఎం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పంచాయితీలకు అందించే నిధుల విషయంలో కీలక ప్రకటన చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం ఖర్చుల కోసం ఏటా ప్రభుత్వం చిన్న గ్రామ పంచాయతీలకు రూ.100, పెద్ద గ్రామ పంచాయతీలకు రూ.250 ఇచ్చేదని.. గత 34 సంవత్సరాలుగా ప్రభుత్వం ఇంతే మొత్తంలో నిధులు ఇచ్చేదని పవన్ తెలిపారు. అయితే తాజాగా పవన్ కళ్యాణ్ ఆ మొత్తాన్ని భారీ స్థాయిలో పెంచారు. మేజర్ గ్రామ పంచాయతీలకు రూ.25 వేలు, మైనర్ గ్రామ పంచాయతీలకు రూ.10 వేల రూపాయలు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని పంచాయతీ రాజ్ శాఖకు ఆదేశాలు జారీ చేశారు.

కూతురు పుట్టినరోజు.. నటీనటులకు మంచు విష్ణు 10 లక్షల విరాళం

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పంచాయితీలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కనీసం పంద్రాగష్టు, రిపబ్లిక్ డే నిర్వహణ కోసం తగినన్నీ నిధులు ఇవ్వలేదని పేర్కొన్నారు. నామ్ కే వాస్తే గా రూ. 100, రూ. 150లు ఇచ్చారని మండిపడ్డారు. ఏపీలో పంచాయితీలు, సర్పంచుల వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ కళ్యాణ్ తెలిపారు. పంచాయతీలు, సర్పంచుల వ్యవస్థను ఎన్డీఏ ప్రభుత్వం బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు వారికి నిధుల కేటాయింపు పెంచుతున్నామన్నారు.

ఇదేందయ్యా ఇదీ.. కొత్త సినిమా కంటే మురారి రీ రిలీజ్ ఎక్కువ కొల్లగొట్టిందే?

అలాగే.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు కోసం రాష్ట్రంలోని 13 వేల 326 పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించినట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. గ్రామాల్లో ఏ పనులు చేయాలి? ఎలాంటి పనులకు ఆమోదం తెలపాలన్న విషయాల్ని గ్రామ సభలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. తాము చేపట్టే పనుల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు పెరుగుతాయని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే, సర్పంచి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులతో కలిసి సభ జరుగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## సుంకిశాల సైడ్ వాల్ కూలిపోవడంపై సమగ్ర దర్యాప్తు

### - సీపీఐ(ఎం) పరిశీలన బృందం సందర్శన



సుంకిశాల ప్రాజెక్టు సైడ్ వాల్ కూలిపోవడంపై సమగ్ర దర్యాప్తు జరపాలని, అందుకు బాధ్యులైన వారిపై చట్ట రిత్యా చర్య తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ పడిపోయిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. నిర్మాణం చేస్తున్న మెగా ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ కంపెనీ కాల పరిమితిలో నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఈ ప్రాజెక్టుపై జరుగుతున్న పనులను పర్యవేక్షించడం లేదన్నారు. కూలిపోయిన సమయంలో పనిచేసే వాళ్ళు లేకపోవడం వల్ల ప్రాణ నష్టం జరగలేదన్నారు. పర్వేదుల నుండి సుంకిశాల ప్రాజెక్టు వరకు రోడ్డు అధ్వానంగా ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు కూడా చేయలేదని చెప్పారు. నిర్మాణం చేస్తున్న సంస్థ కొన్ని జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని, వరదలు పైనుండి వస్తున్నప్పుడు సిమెంటు పనులు చేయడం, సరిగా క్యూరింగ్ కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న పనులపై నిరంతరం పర్యవేక్షణ పెట్టి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రతినిధి బృందంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు బండా శ్రీశైలం, కూనురెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పి నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, షేక్ బషీర్, పూల సత్యనారాయణ, దుబ్బ రామచంద్రం, బాపు రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి రోజా సంచలన నిర్ణయం!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో రోజా మాట్లాడిన మాట్లాడకపోయినా సంచలనమే. ప్రస్తుతం గత ఎన్నికల ఓటమితో సైలెంట్ గా తన పని తాను చేసుకోబోతున్న రోజా పైన ఆసక్తికర చర్చ జరుగుతుంది.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పైన, లోకేష్ పైన, పవన్ కళ్యాణ్ పైన నోరు పారేసుకున్న రోజా ప్రస్తుతం పార్టీ అధికారంలో లేకపోవడంతో రోజా సైలెంట్ అయ్యారు.

రోజా ఏపీ రాజకీయాలకు గుడ్ బై

అలాగే నగరి నియోజకవర్గంలో రోజా ఓటమిపాలు కావడంతో ఆమె పొలిటికల్ కెరీర్ పైన ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతుంది. రోజా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి తమిళ స్టార్ హీరో విజయ్ పార్టీ తరఫున పోటీ చేస్తారని ప్రస్తుతం వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఎక్కువగా తమిళనాడులోనే తిరుగుతున్న రోజా తమిళ రాజకీయాలలోకి ఎంట్రీ ఇస్తారని, ఏపీ రాజకీయాల నుంచి వైదొలుగుతారని ఆసక్తికర చర్చ జరుగుతుంది.

రోజా పై జరుగుతున్న ప్రచారానికి కారణం ఇదే

రోజా సొంత నియోజకవర్గమైన నగరిలోనూ సొంత పార్టీలో ఆమెకు శత్రువులు ఉండడంతో వైసీపీలో ఇమడలేకపోతున్నట్టుగా కూడా టాక్ వినిపిస్తుంది. ఓ పక్క వైసిపి అధికారంలో లేకపోవడం, మరోవైపు సొంత పార్టీ నేతలతో ఉన్న సమస్యలు, వైసీపీకి గుడ్ బై చెప్పి వేరే పార్టీలోకి వెళదామన్నా ఏపీలోని ఇతర పార్టీలలోకి వెళ్లలేని పరిస్థితి వెరసి రోజా రాజకీయాలలో ఎలాంటి అడుగు వేయాలో అర్థంకాక తమిళనాడు రాజకీయాలపై ఫోకస్ చేస్తున్నారని ప్రచారం సాగుతుంది.

రోజా సైలెన్స్ తోనూ అనుమానం

అయితే గత కొద్ది రోజులుగా రోజా పొలిటికల్ కెరీర్ పైన పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నా దీనిపైన ఇప్పటివరకు రోజా స్పందించలేదు. ఇది నిజమా.. అబద్ధమా.. తన రాజకీయ భవితవ్యం ఏంటి అన్న విషయం పైన రోజా ఇప్పటివరకు మాట్లాడలేదు. దీంతో కూడా ఆమె రాజకీయంగా సంచలన నిర్ణయం తీసుకుంటారన్న అనుమానం బలపడుతుంది.

### రోజా మౌనం వీడితేనే విషయం తెలిసేది

అయితే రోజా పార్టీ మారుతున్నట్టు పెద్ద ఎత్తున ప్రచారం అవుతున్న వార్తల పైన ఆమె వేగంగా స్పందిస్తే బాగుంటుందని నెటిజెన్లు అభిప్రాయపడుతున్నారు. మరి ఏపీ రాజకీయాలకు నిజంగానే రోజా గుడ్ బై చెబుతారా? రోజా రాజకీయాల విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నారా? అన్నదానికి రోజానే సమాధానం చెప్పాలి.

# టీడీపీ పోటీలో ఉన్నట్టా.. లేనట్టా.?

విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై తెలుగుదేశం పార్టీ ఇంకా నాన్చుతోంది. నోటిఫికేషన్ విడుదలై నామినేషన్‌లు స్వీకరణ ప్రక్రిక మొదలైనా ఇప్పటివరకు అభ్యర్థిని ఖరారు చేయలేదు చంద్రబాబునాయుడు. అధికారంలో ఉండి కూడా అభ్యర్థిని ఖరారు చేయకపోవడంపై పార్టీ శ్రేణులు అసంతృప్తికి లోనవుతున్నారు. విశాఖకు చెందిన టీడీపీ నేతలు పోటీకి రెడీగా ఉన్నారు. అభ్యర్థిగా పీలా గోవింద్ సత్యనారాయణ పేరును ఫైనల్ చేసుకున్నారు. అన్ని వివరాలతో చంద్రబాబు వద్దకు వెళ్ళగా ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ఖచ్చితంగా గెలిచేలా ఉంటేనే పోటీ చేద్దామని శ్రేణులకు చెప్పినట్లు సమాచారం. అసలు ఎంత మంది ఓటర్లు ఉన్నారు.. ఎవరికి ఓటేస్తారు.. సహా మొత్తం సమగ్ర వివరాలతో రావాలని ఆదేశాలు ఇవ్వడంతో వారు నిరుత్సాహానికి గురవుతున్నారు. విశాఖ జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుంచి స్పష్టత రావాల్సి ఉండటంతో నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదాలా ఉంటే మాజీసీఎం జగన్ ముందు జాగ్రత్తగా ఓటర్లను క్యాంపులకు తరలించి చంద్రబాబుకి షాక్ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అనగానే ముందస్తు జాగ్రత్త పడ్డారు జగన్. ముఖ్యంగా అరకు, పాడేరు నియోజకవర్గాల ఓటర్లను క్యాంపులకు తరలించారు. నియోజకవర్గాల వారీగా వారిని తనవద్దకు పిలిపించుకుని బుజ్జగించి ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని చెప్పి క్యాంపులకు పంపించారు. ఎమ్మెల్సీ ఎన్నికను జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు కాబట్టి నెలాఖరు వరకూ వారిని క్యాంపుల్లో ఉంచి నేరుగా ఓటింగ్ కు తీసుకు రావాలని నిర్ణయించుకున్నారు. దీంతో టీడీపీ నేతలు నేరుగా ఓటర్లతో సంప్రదింపులు జరపడానికి వీలు లేకుండా పోయింది. చేసేదేమీ లేక చంద్రబాబు కేడర్‌పై అసహనం వ్యక్తపరుస్తున్నారని



తెలుస్తోంది. ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదని వారిని ప్రశ్నిస్తున్నారట. వైసీపీ ఓటర్లు .. జగన్ తో భేటీకి వెళ్లినా ఆ పార్టీకి ఓటు వేయలేదని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలోనూ అదే జరుగుతుందని అంటున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు అందరూ కూటమి నేతలేనని.. అలాగే ప్రభుత్వం కూడా చేతిలో ఉన్నందున.. వైసీపీ క్యాంపులకు వెళ్లిన ఓటర్లు కూడా చివరికి ఓటు దగ్గరకు వచ్చే సరికి కూటమికే వేస్తారని చెప్తున్నారట. ఈ మేరకు తాము ఏర్పాట్లు చేసుకుంటామని అధినేతకు గ్యారంటీ ఇచ్చారని తెలుస్తోంది. ప్రస్తుతం విశాఖ వేదికగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ జరిగితే.. రెండు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారుతుంది. పూర్తి బలమున్నా అభ్యర్థి ఓడిపోతే వైసీపీ గడ్డు పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. టీడీపీ ఓడిపోతే కావాల్సిన ఓట్లను మేనేజ్ చేసుకోవడం చేత కాలేదన్న విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే పోటీ చేస్తే గెలిచి తీరాలన్న టార్గెట్ తో ఉన్నారు ఇరుపార్టీల అధినేతలు. విశాఖ స్థానిక సంస్థల బలాబలాలను ఓసారి పరిశీలిస్తే వైసీపీకి 600 మంది సభ్యులుండగా టీడీపీ కేవలం 200 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. వైసీపీ నుంచి ఓటర్లను లాక్కునేందుకు టీడీపీ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఆగస్టు 13 వరకు నామినేషన్ల స్వీకరణకు గడువు ఉండగా 14న పరిశీలన, ఆగస్టు 16న ఉపసంహరణకు అవకాశం ఉంది. ఆగస్టు 30న ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉపఎన్నిక జరగనుంది. సెప్టెంబరు 3న ఫలితాలు రిలీజ్ కానుండగా సెప్టెంబరు 6వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగియనుంది.


# స్థిరనివాసం లేకుండా సంచార జీవితం గడుపుతున్న ఎస్సీ ఎస్టీ కులాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

హసన్ పర్తి మండలం **ఆగస్టు 25 జనం రిపోర్టర్ :** తెలంగాణ దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ కుమార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సామాజిక,ఆర్థిక సర్వే కు కమిషన్ వేసి ఎస్సీ ఎస్టి లరిజర్వేషన్ లను శాస్త్రీయంగా వర్గీకరించాలి. ఎస్సీ ఉపకులాలకు మొదటి ప్రాధన్యం ఇవ్వాలి. రిజర్వేషన్ అనుకూల వ్యతిరేక వాదులు రెచ్చగొట్టె వాఖ్యలు చేసి అణగారిన కూలాల మధ్య మరింత అగాధాన్ని పెంచవద్దు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ సుప్రిం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ,ఎస్టి ల పై నేటికి కొనసాగుతున్న. అంటరానితనం, కుల వివక్ష , అణచివేత సామాజిక,ఆర్థిక రాజకీయ రంగాలలో అభివృద్ధి పై అధ్యయానానికి ప్రత్యేక జాతీయ స్థాయి కమిషన్ వేసి ఎస్సీ ,ఎస్టి లరిజర్వేషన్ లను శాస్త్రియంగా జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. అదె విధంగా కులగణన చెపట్టాలన్నారు.అణగారిన కులాల మధ్య మరింత అగాధాన్ని పెంచెందుకు మనువాదులు అగ్రకులాలు చేసె కుట్ర ,మాయలో పడి రిజర్వేషన్ అనుకూల,వ్యతిరేక వాదులు రెచ్చగొట్టె వాఖ్యలు చెయకుండా సహనంతో ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం ,వివక్ష వల్ల రిజర్వేషన్ ఫలాలు అందక నేటికి ఊరికి దూరంగా అంటరానితనం, అవమానాలు ఆకలి కి గురవుతు స్థిర నివాసం లేకుండా సంచార జీవితం గడుపుతున్న ఎస్సీ, ఎస్టీ కులాలకు,కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత గా వర్గీకరణ ఫలాలు అందించాలన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం జనాభా దామాషా గా వాటాను పంచుకొని కొటాను పెంచుకుందా మన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదికన కాకుండా తెలంగాణ కొణం లో వర్గీకరణ జరగలన్నారు.రాష్ట్రం లో సైతం ఎస్సీ ఎస్టీ స్థితిగతుల అధ్యయానానికి కమిషన్ వెసి పెరిగిన జనాభా ప్రతిపాదిక రిజర్వేషన్ లను పెంచాలన్నారు.ఎస్సీ,ఎస్టీ ల రిజర్వెషన్లను రాష్ట్రం లో పెంచుతామనె హమిని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకొవాలన్నారు.క్రిమిలేయర్ ను కేవలం ఎస్సీ ఎస్టీ ల కె పరిమితం చెయకుండా ప్రధాన మంత్రి పదవి నుండి అన్ని స్థాయిలలో న్యాయ,పరిపాలన,విద్య,ఉద్యోగ రాజకీయ రంగాలలో అన్ని కులాలలో క్రిమిలేయర్ ను అమలు చెయలన్నారు.



తరతరాలుగా అనధికారంగా రిజర్వెషన్ లను అనుభవిస్తున్న అగ్రకులాలకు క్రిమిలేయర్ గురించి మాట్లాడె అర్హత లేదన్నారు. అన్ని రంగాలలో అగ్రకులాలు తిష్ఠ వేశాయన్నారు.డాక్టర్ అంబేద్కర్ అందించిన రిజర్వెషన్ లను పొంది ఉన్నత స్థాయిలో వున్న కుటుంబాలు రిజర్వెషన్ లను స్వచ్చంధంగా వదులుకొని నేటికి అభివృద్ధికి దూరంగా వున్న తోటి ఎస్సీ ఎస్టీ లు అవకాశాలు అందుకునె విధంగా ప్రయత్నించాలన్నారు.. అగ్రకులాలు పొందుతున్న ఇడబ్లుఎస్ ముసుగులో అగ్రకులాలకు వున్న 8 లక్షల అదాయ పరిమితిని ఎస్సీ, ఎస్టీ, బిసిలకు సైతం పెంచాలన్నారు. ఇడబ్ల్యు ఎస్ రిజర్వెషన్ లలో వర్గీకరణ చేయకుండా,ఎస్సీ,ఎస్టిల వర్గీకరణ గురించె నిరంతరం చర్చలో పెట్టి ఎస్సీ,ఎస్టి ల మధ్య వైరధ్యాన్ని అగ్రకులాలు,పాలకులు సృష్టిస్తు తమ అధికారాన్ని శాశ్వతంగా నిలబెట్టుకునె కుట్రలను తిప్పికొట్టాలన్నారు.ఎస్సీ, ఎస్టీ ల వర్గీకరణ కు కేంద్ర ప్రభుత్వం మార్గ దర్శకాలను రూపొందించాలన్నారు.విద్య,ఉపాధి అవకాశాల పై పార్లమెంటు లో చర్చించి సమగ్ర కార్యచరణనను ప్రకటించాలన్నారు.ఎస్సీ క్రిస్టియన్ లకు ఎస్సీ హెుదా కల్పించాలన్నారు.ఇప్పటి వరకు రిజర్వేషన్ లను అనుభవించిన కుటుంబాల వివరాల సేకరణ జరిపి వారికి ప్రాధన్యాత క్రమంలో రిజర్వేషన్ లను కల్పించాలన్నారు. రాజ్యాంగం లోని 341 ఆర్టికల్ పై పార్లమెంటు లో సమగ్రంగా చర్చించి రిజర్వేషన్ ల వివాదానికి శాశ్వత పరిష్కారం చేయాలన్నారు.రిజర్వేషన్ లలో ప్రమోషన్ లను సక్రమంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణ చెస్తు ప్రభుత్వ ఉద్యోగాలు లేకుండా చెస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టాలని,ప్రవేటికరణకు వ్యతిరేకంగా ,ప్రవెట్ రంగంలో రిజర్వేషన్ లను అమలు చేయాలన్నారు రిజర్వేషన్ ల పరిరక్షణకు ఉద్యమించాలన్నారు.వర్గీకరణ డిమాండ్ నెరవెరినందున భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తున్న మనువాద బిజెపి చెర నుండి యంఆర్ పిఎస్ నేత మంద కృష్ణ మాదిగ బయటపడి డాక్టర్ అంబేద్కర్ చూపిన రాజ్యాధికారం కొసం ఐక్యపొరాటానికి సిద్ధం కావాలని కొరారు. సమాజ మార్పుకొసం జీవితాలను త్యాగం చేసిన మాలలను మనువాదులుగా చిత్రికరించడం మంద కృష్ణకు తగదన్నారు.యం అర్ పిఎస్ ఉద్యమానికి అనేక మంది మాలలు మద్దతు ఇచ్చారనె విషయాన్ని మరువద్దన్నారు.తోటి అణగారిన కులాల ను శత్రువులు గా,దొపిడి దారులు గా ముద్రలు వేయడం మానుకొవలన్నారు..దళితులు మనువాదానికి వ్యతిరేకంగా, భారత రాజ్యాంగ రక్షణకు ఐక్యపొరాటాలు చేయడమే తక్షణ కర్తవ్యం అన్నారు.

# రష్యాలోకి ఉక్రేనియన్ చొరబాటు




మంగళవారం తెల్లవారుజామున ఉక్రేనియన్ సైన్యం రష్యాలోని కుర్స్క్ ప్రాంతంపై భారీ దాడిని ప్రారంభించింది. అనేక ప్రదేశాల్లో సరిహద్దును ఛేదించింది. సరిహద్దుకు 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న సుద్జా పట్టణంపై దాడి జరిగింది. నేమ్సేక్ జిల్లా పరిపాలనా కేంద్రంగా ఉన్న పట్టణం నిరంతర విచక్షణారహిత ఫిరంగి, డ్రోన్ దాడులకు గురైంది. రష్యా సైనిక అంచనాల ప్రకారం 1,000 మంది వరకు ఉక్రేనియన్ సైనికులు దాడిలో పాల్గొన్నారు. వివిధ రకాల ట్యాంకులు, అమెరికా-నిర్మిత స్ట్రైకర్ ఆర్మర్డ్ పర్సనల్ క్యారియర్లు, ఇతర సాయుధ కార్లు, సామగ్రితో సహా డజన్ల కొద్దీ భారీ హార్డ్వేర్ను ఉపయోగించారు. రష్యా సైన్యం ముందుకు సాగుతున్న ఉక్రేనియన్ బలగాలపై ఫిరంగి, వైమానిక, బాలిస్టిక్ క్షిపణి దాడులను నిర్వహించడంతో ఈ పోరాటం బుధవారం వరకు కొనసాగింది. ఆక్రమణ దళం 300 మంది సైనికులను, కనీసం ఆరు ట్యాంకులతో సహా 54 సాయుధ వాహనాలను కోల్పోవడంతో చొరబాటు ఆగిపోయిందని రష్యా జనరల్ స్టాఫ్ చీఫ్ వాలెరీ గెరాసిమోవ్ బుధవారం అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్కు చెప్పాడు. పౌరులు, నివాస భవనాలు, అంబులెన్స్లపై ఉక్రేనియన్ మిలిటరీ 'విచక్షణారహితంగా దాడులు' చేయడంతో పుతిన్ 'పెద్ద-స్థాయి రెచ్చగొట్టే చర్య'గా అభివర్ణించిన దాడిని మాస్కో ఖండించింది. రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా ఈ దాడిని కీవ్ తన 'ఘోరమైన సమీకరణను' పొడిగించేందుకు ఒక పొగ తెరగా ఉపయోగించారని సూచించింది. డ్రైవ్ను మరో మూడు నెలలు పొడిగించే చట్టాన్ని ఉక్రేయిన్కు చెందిన వ్లాదిమిర్ జెలెన్స్కీ బుధవారం నిశ్శబ్దంగా సంతకం చేశారని ఆమె పేర్కొంది. కీవ్ రష్యన్ మిలిటరీ ద్వారా కొత్త సరిహద్దు దాడిని ఊహించినట్లు కనిపిస్తోంది. కుర్స్క్ సరిహద్దుగా ఉన్న ఉక్రెయిన్లోని సుమీ రీజియన్లోని అధికారులు బుధవారం సరిహద్దుకు 10 కిలోమీటర్ల లోపు ప్రాంతాల నుంచి పౌరులను ఖాళీ చేయమని ప్రకటించారు. డ్రుజ్బా పైప్లైన్ ద్వారా ప్రవహించే సహజ వాయువు పరిమాణం ఇప్పటికే తగ్గింది. రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోని సుడ్జా వద్ద స్టేషన్ను ఉక్రేనియన్ దళాలు స్వాధీనం చేసుకున్నాయని మాజీ స్లోవాక్ ఆర్థిక మంత్రి కారెల్ హిర్మాన్ ఆరోపించాడు. 'స్లోవేకియా వైపు ఉక్రెయిన్ ద్వారా రష్యా గ్యాస్ సరఫరాలు తీవ్రంగా ప్రమాదంలో ఉన్నాయి' అని హిర్మాన్ ఫేస్బుక్ పోస్ట్లో గురువారం తెలిపాడు. గ్యాస్ సరఫరా ప్రవాహం 37.25 మిలియన్ క్యూబిక్ మీటర్లకు పడిపోయిందని, ఇది మే 2023 నుంచి కనిష్ట రోజువారీ వాల్యూమ్ అని ఆయన పేర్కొన్నాడు. గతంలో 42 మిలియన్ క్యూబిక్ మీటర్ల వద్ద పైప్లైన్ స్థిరంగా ఉందని హిర్మాన్ చెప్పాడు. మాజీ ఆర్థిక మంత్రి బుధవారం బ్రాటిస్లావాలో తన ప్రెస్ కాన్ఫరెన్స్లో మాట్లాడుతూ పోరాటం ఫలితంగా ఉక్రెయిన్ ద్వారా రష్యన్ సహజ వాయువు ప్రవాహాన్ని 'పూర్తిగా ఆపివేయవచ్చు' అని హెచ్చరించాడు. అమెరికా ఉక్రేనియన్ సైన్యంలోని నియో-నాజీల గొలుసును తొలగించాలని, ఉక్రెయిన్కు ఆయుధాల సరఫరాను నిలిపివేయాలని వాషింగ్టన్లోని రష్యా రాయబారి అనటోలీ ఆంటోనోవ్ అన్నాడు. ఫిబ్రవరి 2022లో రష్యా-ఉక్రెయిన్ శత్రుత్వం చెలరేగిన తర్వాత కూడా గాజ్ప్రోమ్ ఉక్రేనియన్ భూభాగం ద్వారా ఇంధనాన్ని పంపడం కొనసాగించింది. ఉక్రెయిన్ యుద్ధ ప్రయత్నాలకు ఆజ్యం పోసిన కీవ్కు రవాణా రుసుము చెల్లించింది. అయితే రష్యా ఎగుమతులన్నింటినీ నిలిపివేయాలని ఉక్రేనియన్ ప్రభుత్వం ఇటీవల పట్టుబట్టింది. సుడ్జా ఉక్రెయిన్, రష్యా మధ్య ఆపరేషన్లో ఉన్న చివరి గ్యాస్ మీటరింగ్ స్టేషన్. 2022 ప్రారంభంలో ఉక్రెయిన్ డాన్బాస్లోని సోఖ్రానోవ్కా స్టేషన్ను మూసివేసింది. ఆ సంవత్సరం ఆగస్టులో అన్ని గ్యాస్ ప్రవాహాలను సుడ్జా ద్వారా మళ్లించాలని కీవ్ కోరింది. దానిని మాస్కో తిరస్కరించింది.

## సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయం




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు మరో గుడ్ న్యూస్ చెప్పనున్నారని తెలిసింది. ఈ మేరకు ఆయన కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. తెలుపు రంగు రేషన్ కార్డులున్న వారికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ఇందుకోసం ఎంత ఖర్చవుతుందన్న విషయాన్ని ఇప్పటికే పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆయన ఆదేశించినట్లు తెలిసింది. ఒక సిలిండర్ మూడు నెలలు వస్తుందని, ఏడాదికి మూడు సిలిండర్లు ఎంత మందికి ఇవ్వాల్సి ఉంటుందన్న లెక్కలు వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెబుతున్నారు. అప్పటి నుంచే...రాష్ట్రంలో 1.48 కోట్ల రేషన్ కార్డులున్నాయి. ఇందులో తెలుపు రంగు రేషన్ కార్డులు కూడా దాదాపు అరవై లక్షలకు పైగానే ఉంటాయని చెబుతున్నారు. అరవై లక్షల మంది ఇళ్లకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే తెలుపు రంగు రేషన కార్డులున్న వారంతా కేవైసీ చేసుకోవాలని చెప్పడంతో ఇప్పటికే గ్యాస్ కంపెనీల వద్దకు క్యూ కడుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు నెలలో ప్రారంభిస్తే, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను సెప్టంబరు లేదా అక్టోబరు నెల నుంచి ఇవ్వాలన్న యోచనలో ఉన్నారని తెలిసింది. దసరా కానుకగా మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయాలని చంద్రబాబు దాదాపుగా నిర్ణయానికి వచ్చినట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. విపక్షం విమర్శలను తిప్పికొట్టేందుకు త్వరగానే దీనిని అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమవుతున్నారని తెలిసింది.

## 109 రకాల పంటల వంగడాలను విడుదల చేసిన ప్రధాని



వ్యవసాయ ఉత్పాదకత, రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం సరికొత్త విత్తనాలను విడుదల చేశారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల్లో అధిక దిగుబడినిచ్చే, రకరకాల వాతావరణల పరిస్థితిని తట్టుకునేలా ఈ బయోఫోర్టిఫైడ్ విత్తనాలను తయారు చేశారు. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో అధిక దిగుబడినిచ్చే 109 రకాల పంటల వంగడాలను ప్రధాని మోదీ విడుదల చేశారు. 109 రకాల వంగడాలలో 61 పంటల్లో 34 క్షేత్ర పంటలు, 27 ఉద్యాన పంటలు ఉన్నాయి. ఈ విత్తనాల్లో.. పొలాల్లో పండే పంటల విషయానికొస్తే.. మినుము, నూనెగింజలు, చిక్కుడు, చెరకు, పత్తి సహా ఇతర పంటలు ఉన్నాయి. అలాగే ఉద్యాన పంటల విషయానికొస్తే, వివిధ రకాల పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, పువ్వులు, ఔషధ పంటలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రైతులతో పాటు శాస్త్రవేత్తలతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో పలు అంశాలపై చర్చించారు. ఇక షకాహార లోపం లేని భారతదేశాన్ని రూపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల వంటి అనేక ప్రభుత్వ కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా బయో ఫోర్టిఫైడ్ రకాల పంటలను ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. దీంతో రైతులకు మంచి ఆదాయం రావడంతోపాటు పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు లభిస్తాయని కేంద్రం అంచానవేస్తోంది.

## మోదీ సర్కార్‌కు ట్విస్ట్ ఇచ్చిన ఖర్గే!




ఢిల్లీ: సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరీ, ఆమె భర్తపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ షేర్ల విలువలను కృత్రిమంగా పెంచేందుకు వీరిద్దరూ దోహదపడ్డారని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చెప్పుకొచ్చింది. ఈ నేపథ్యంలో మోదీ సర్కార్ హయాంలో సెబీ బండారం బట్టబయలైందని ప్రతిపక్ష నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక, ఖర్గే తాజాగా ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ భారీ కుంభకోణంపై జేపీసీ విచారణ జరపాలి. దీనిపై విచారణ జరగనంతవరకు ప్రధాని మోదీ తన స్నేహితుడు(అదానీ)కి సహాయం చేస్తూనే ఉంటారు. ఇదే సమయంలో హిండెన్‌బర్గ్ విషయంలో జనవరి 2023లో సుప్రీంకోర్టు.. సెబీ, అదానీకి క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తు చేశాడు. నేడు ఆర్థిక సంబంధాలకు అధినేతగా చెప్పుకునే అదే సెబీ అసలు బండారం బయటకు వచ్చింది. దేశంలో మధ్యతరగతికి చెందిన చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారులు.. వారు కష్టపడి సంపాదించిన డబ్బును స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతుంటారు. వారు సెబీని విశ్వసిస్తున్నందున వారికి రక్షణ అవసరం అంటూ కామెంట్స్ చేశారు. కాగా, అంతకముందు కాంగ్రెస్ నేతలు హిండన్‌బర్గ్ రీసెర్చ్ విషయంలో కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేత జైరాం రమేష్ కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ.. అదానీ గ్రూప్ చేస్తున్న కుంభకోణాలపై దర్యాప్తు విషయంలో సెబీ ఆసక్తి కనబరచకపోవడానికి గల కారణం ఇప్పుడు అర్థమైంది. దీనిని సుప్రీం కోర్టు నిపుణుల కమిటీ కూడా గుర్తించలేకపోయింది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

## గూగుల్ క్రోమ్ వాడుతున్నవారికి కేంద్రం హెచ్చరిక

చాలా మంది ఇంటర్నెట్‌లో ఏదైనా విషయం గురించి తెలుసుకోవాలన్నా.. ఏది సెర్చ్ చేయాలన్న గూగుల్ క్రోమ్‌న వాడుతుంటారు. అయితే..తాజాగా కేంద్ర ప్రభుత్వం ఈ గూగుల్ క్రోమ్‌ను యూజ్ చేస్తున్నవారికి కీలక హెచ్చరికలు జారీ చేసింది. క్రోమ్ బ్రౌజర్‌లో అనేక బగ్‌లు ఉన్నాయనీ తెలిపింది. వాటిని హ్యాకర్లు ఉపయోగించుకోవచ్చని పేర్కొంది ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ . ఈ మేరకు గూగుల్ యూజర్లు క్రోమ్ బ్రౌజర్లు వెంటనే అప్‌డేట్ చేసుకోవాలని సెర్ట్ ఇన్ సూచించింది. అలా చేయడం ద్వారా అప్‌డేట్ అయ్యి సేఫ్‌గా ఉండొచ్చని పేర్కొంది. క్రోమ్ వెబ్ బ్రౌజర్‌లో చాలా లోపాలు ఉన్నాయనీ. .వాటిని వాడుకుని హ్యాకర్లు సిస్టమ్స్‌ను రిమోట్‌లోకి తీసుకుని నియంత్రించి అవకాశాలు ఉన్నాయని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ పేర్కొంది. హ్యాకర్లు క్రోమ్‌ను హ్యాక్ చేసిన తర్వాత సిస్టమ్‌లో స్టోర్ చేసి పెట్టుకుని ఉంచిన డేటాను కాపీ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపింది. తద్వారా జనాల ప్రైవసీని కూడా హ్యాక్ చేసి వేధింపులకు పాల్పడే అవకాశాలు లేకపోలేదని తెలిపింది. సిస్టమ్‌ను రిమోట్‌గా షట్‌డౌన్ చేయవచ్చని గూగుల్ క్రోమ్ బ్రౌజర్‌లో సేవ చేసుకున్న అన్ని పాస్‌వర్డ్‌లను సైతం తస్కరించేందుకు ఛాన్స్ ఉందని పేర్కొంది. అంతటితో ఆగకుండా మాల్వేర్‌ను నెట్‌వర్క్‌తో పాటు కంప్యూటర్‌లో చొప్పించేందుకు చాన్సెస్ ఉన్నాయని వెల్లడించింది. విండోస్, మ్యాక్ యూజర్లు తప్పనిసరిగా గూగుల్ క్రోమ్ 127.0.6533.88/89కి అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. క్రోమ్ బ్రౌజర్‌ను ఆటోమేటిక్ అప్‌డేట్ మోడ్‌లో ఉంచాలని.. తద్వారా ఎప్పటికప్పుడు లోపాలను నివారించవచ్చని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ పేర్కొంది.

## ప్రపంచ కోటీశ్వరుడు అయిన కొడుకుని చూసేందుకు వెళ్లిన తల్లి



ప్రపంచ బిలియనీర్లలో ఒకరైన ఎలోన్ మస్క్ తల్లి మాయె మస్క్ ఒకప్పుడు ఒక పడకగది ఇంట్లో కుటుంబంలా జీవించేవారని వెల్లడించారు.

ఎలోన్ మస్క్ తల్లి నేలపై నిద్రపోతోంది

ఆమె తన కుమారుడు ఎలోన్ మస్క్‌ని సందర్శించినప్పుడు, అతను తరచుగా నేలపై ఉన్న పరుపు లేదా దుప్పటిపై లేదా గ్యారేజీలో ఉన్న పరుపుపై ??కూడా పడుకుంటాడని ఆమె నివేదించింది. అదేమిటంటే.. టెక్సాస్‌లోని స్పేస్‌ఎక్స్ రాకెట్ స్థావరంలో తన కుమారుడిని సందర్శించానని, అక్కడ అతిథులకు వసతి కల్పించడానికి స్థలం లేదని, అందుకే గ్యారేజీలో ఉంచిన పరుపుపై ??నిద్రించాల్సి వచ్చిందని మాయె మస్క్ తెలిపింది. నేను చిన్న పిల్లవాడిగా కలహారి ఎడారిలో సింహాలు మరియు హైనాలు చుట్టూ నేలపై పడుకున్నాను. అంతకంటే ఎక్కువ, మాయె మస్క్ చెప్పారు. ఎలోన్ మస్క్ తన విలాసవంతమైన ఇళ్లను విక్రయించి, తన స్పేస్‌ఎక్స్ రాకెట్ బేస్ పక్కనే ఒక చిన్న ఇంటిని కొనుగోలు చేశాడు. ఆయన ఎక్కువ సమయం అక్కడే ఉంటారని చెప్పడం గమనార్హం.

# బంగ్లాదేశ్ చీఫ్ జస్టిస్ రాజీనామా



బంగ్లాదేశ్‌లో మరోసారి నిరసనలు చెలరేగాయి. ఈసారి నిరసనకారులు సుప్రీంకోర్టును లక్ష్యంగా చేసుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి 2 గంటల్లోగా రాజీనామా చేయాలని డిమాండు చేశారు. ఇతర న్యాయమూర్తులూ దిగిపోవాలంటూ కోర్టు వద్దకు శనివారం ర్యాలీ నిర్వహించారు. న్యాయ వ్యవస్థను సంస్కరించాలని డిమాండు చేశారు. దీంతో చీఫ్ జస్టిస్ ఒబైదుల్ హసన్ వెంటనే రాజీనామా చేశారు. కొన్ని గంటల తర్వాత మరో ఐదుగురు న్యాయమూర్తులు వైదొలగారు. తొలుత న్యాయమూర్తులతో సమావేశానికి బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఒబైదుల్ హసన్ పిలుపునిచ్చారు. దీనికి తాత్కాలిక ప్రభుత్వం అనుమతి లేదని, ఆయన దేశం విడిచి పారిపోవచ్చనే వార్తలతో ఒక్కసారిగా నిరసనలు చెలరేగాయి. విద్యార్థులతోపాటు పలువురు సుప్రీంకోర్టు వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. దీంతో న్యాయమూర్తుల సమావేశం రద్దయింది. అక్కడితో శాంతించని ఆందోళనకారులు కోర్టును చుట్టుముట్టారు. చీఫ్ జస్టిస్ 2 గంటల్లో దిగిపోవాలని డిమాండ్లు చేశారు. దీంతో మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో 65 ఏళ్ల ఒబైదుల్ రాజీనామా చేశారు. రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిన మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆయన సన్నిహితుడు. దేశంలోని న్యాయమూర్తులందరి క్షేమం కోసం రాజీనామా చేస్తున్నానని ఒబైదుల్ ప్రకటించారు. మరోవైపు సుప్రీంకోర్టుకు సైన్యం భద్రత కల్పించింది. 'చీఫ్ జస్టిస్ రాజీనామా లేఖ న్యాయ మంత్రిత్వశాఖకు చేరింది. దీనిని అధ్యక్షుడు షహబుద్దీన్‌కు పంపిస్తాం. త్వరలోనే ఆయన నిర్ణయం తీసుకుంటారు. ప్రధాన న్యాయమూర్తి లేఖే మాకు అందింది. మిగిలిన వారి గురించి సమాచారం లేదు' అని న్యాయశాఖ తాత్కాలిక సలహాదారు (మంత్రికి సమానం) ఆసిఫ్ నజ్రుల్ తెలిపారు. ఢాకా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ మక్సూద్ కమల్, షజలాల్ వర్సిటీ వీసీ ఫరీద్ ఉద్దీన్ అహ్మద్ రాజీనామా చేశారు. తమపై దాడులను నిరసిస్తూ బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో హిందువులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. తమపై, తమ ఆలయాలు, ఇండ్లపై జరుగుతున్న దాడులకు నిరసన తెలిపారు. తామూ బెంగాలీలమే అని, హిందువులకు కూడా బంగ్లాదేశ్‌లో నివసించే హక్కు ఉందని పేర్కొంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. హసీనా రాజీనామా తర్వాత హిందువులపై దాడులు జరిగాయి. ఒక హిందూ స్కూల్ టీచర్, ఇద్దరు కౌన్సిలర్‌లను అల్లరిమూకలు హతమార్చాయి. హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులను బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఖండించారు. దాడులు హేయమైనవని, హిందూ, క్రైస్తవ, బౌద్ధ కుటుంబాలకు రక్షణగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

# రేపు దేశం వణికిపోనుంది.. మార్కెట్ రక్తసిక్తమైంది!




అదానీ గ్రూప్, సెబీపై హిండెన్‌బర్గ్ పలు ఆరోపణలు చేసింది. దీంతో రేపు స్టాక్ మార్కెట్ రక్తమోడుతుందోనన్న భయం నెలకొంది. అదానీ గ్రూప్ స్టాక్స్ పతనమయ్యే అవకాశం ఉంది. ఆ స్టాక్ ఎఫెక్ట్స్ వల్ల ఇతర స్టాక్స్ విలువ కూడా చైన్ ఎఫెక్ట్ లాగా మెరుగుపడే అవకాశం ఉంది. గతేడాది హిండెన్‌బర్గ్ కంపెనీ అదానీ గ్రూప్‌పై పలు ఆరోపణలు చేసింది. ఈ విషయంలో సెబీ అప్పట్లో పెద్దగా చర్యలు తీసుకోలేదు. కోర్టులోనూ అదానీకి వ్యతిరేకంగా ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. ఇలాంటి పరిస్థితుల్లోనే అదానీ గ్రూప్ మోసాలకు పాల్పడుతున్న విదేశీ కంపెనీల్లో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) చైర్మన్ మధాబీ బుచ్‌కు షేర్లు ఉన్నాయని హిండెన్‌బర్గ్ కంపెనీ షాకింగ్ సమాచారాన్ని వెల్లడించింది. అదానీ గ్రూప్ మోసానికి పాల్పడినందునే సెబీ చైర్మన్‌పై చర్యలు తీసుకోలేదని సంచలన ఫిర్యాదు అందింది. ఫిర్యాదు ఏంటి?: అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ భారత స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీపై సంచలన ఆరోపణలు చేసింది. బుచ్ అదానీకి చెందిన ఓవర్సీస్ స్టాక్స్‌లో సెబీ చీఫ్ మాధబి పూరీ పెట్టుబడులు పెట్టారు. అందుకే చర్యలు తీసుకోకుండా అదానీపై అభియోగాలు మోపింది. అంటే అదానీకి చెందిన విదేశీ స్టాక్స్‌లో సెబీ చైర్మన్ మధాబి పూరీ బుచ్ డబ్బు పెట్టుబడి పెట్టడమే అదానీపై సెబీ చర్య తీసుకోకపోవడానికి కారణం. అదానీ గ్రూప్ ఎలాంటి భయం లేకుండా పని చేస్తుంది. సెబీ చైర్మన్ మధాబి పూరీ బుచ్ అదానీకి మధ్య ఉన్న సంబంధాలే ఇందుకు కారణం. ప్రస్తుత సెబీ చైర్మన్ మరియు అతని భర్త ధవల్ బుచ్ వినోద్ అధానీ ఉపయోగిస్తున్న అదే బెర్ముడా మరియు మారిషస్ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టారు. అదానీ షేర్లలో భారీగా పెట్టుబడులు పెట్టారు. అదానీ కుప్పకూలితే అది కూడా కుప్పకూలుతుంది కాబట్టే అదానీపై సెబీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వచ్చాయి. మాధబి బుచ్ మరియు ఆమె భర్త థావల్ బుచ్ మొదటిసారిగా సింగపూర్‌లో జూన్ 5, 2015న ప్లస్ ఫండ్ 1తో తమ ఖాతాను తెరిచారు. మేము పొందిన విజిల్‌బ్లోయర్ పత్రాల ప్రకారం, ఈ జంట నికర విలువ 10 మిలియన్లుగా అంచనా వేయబడింది. అదే స్టాక్స్‌లో అదానీ గ్రూప్ కూడా ఇన్వెస్ట్ చేసింది. వినోద్ అధానీ ఉపయోగించిన బెర్ముడా, మారిషస్ స్టాక్ మార్కెట్లలోనే సెబీ చైర్మన్, ఆయన భర్త ధవల్ బుచ్ పెట్టుబడులు పెట్టారని హిండెన్‌బర్గ్ సెబీపై సంచలన ఆరోపణలు చేసింది. షేర్లు పడిపోయే అవకాశం: హిండెన్‌బర్గ్ అదానీ గ్రూప్ మరియు సెబీపై అనేక ఆరోపణలు చేసింది. దీంతో రేపు స్టాక్ మార్కెట్ రక్తమోడుతుందోనన్న భయం నెలకొంది. అదానీ గ్రూప్ షేర్లు పడిపోయే అవకాశం ఉంది. ఆ స్టాక్ ప్రభావం వల్ల ఇతర స్టాక్స్ విలువ కూడా చైన్ ఎఫెక్ట్ లాగా మెరుగుపడే అవకాశం ఉంది. రేపు చాలా మంది అదానీ గ్రూప్ నుండి షేర్లను కొనుగోలు చేసే అవకాశం ఉంది. అదేవిధంగా అదానీ గ్రూప్ కారణంగా ఇతర కంపెనీల షేర్లు పడిపోయే అవకాశం ఉంది. ఇది అదానీ గ్రూప్‌ను మించి సెబీపై మోపిన ఆరోపణ. సెబిటాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ రెగ్యులేటరీ బోర్డ్. తద్వారా అదానీ గ్రూపుకే కాదు, స్టాక్ మార్కెట్ మొత్తానికి మంచి అవకాశాలు ఉన్నా యి. ఓవరాల్‌గా స్టాక్ మార్కెట్‌లో చాలా స్టాక్‌లు పతనమవుతున్నాయి. గత ఏడాది దాఖలైన ఫిర్యాదు: అదానీ తన ఆదాయాన్ని తప్పుడుగా పెంచి, బంధువులను ఉపయోగించుకుని విదేశాల్లో నకిలీ కంపెనీలను ప్రారంభించి నకిలీ లావాదేవీల నివేదికలను అందజేస్తోంది. దీని ద్వారా, షేర్లను తప్పుగా పెంచి, వాటితో రుణాలు తీసుకుంటారు, అంటే, తప్పుగా తెచ్చిన పెట్టుబడుల ద్వారా తప్పుగా పెంచిన షేర్లతో రుణాలు తీసుకుంటారు. చేతిలో డబ్బులు లేకపోవడంతో తప్పుడు పెట్టుబడులతో బడ్జెట్ వేషాలు వేసి అంతా మోసం చేస్తున్నారు. హిండెన్‌బర్గ్ తన ఆర్థిక నివేదికలలో అదానీ గ్రూప్ మోసం, పన్ను ఎగవేత మరియు మోసపూరిత నిధుల బదిలీని ఆరోపించింది. అదానీ గ్రూప్ దీనిని ఖండించగా, హిండెన్‌బర్గ్ తన నివేదికకు కట్టుబడి ఉంది.

## ఏపీ, తెలంగాణలో మరిన్ని ఎయిర్‌పోర్టులు..

విజయనగరం: ఆంధ్రప్రదేశ్‌లోని ఓర్వకల్లు, దగదర్తి, నాగార్జునసాగర్, కుప్పంలో ఎయిర్‌పోర్టులను త్వరలో నిర్మిస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. వీటితో పాటు తెలంగాణలో కూడా కొత్త ఎయిర్ పోర్టులను నిర్మిస్తామని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా చాలా ఎయిర్ పోర్టులను త్వరలో పూర్తి చేయనున్నామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. రామ్మోహన్ నాయుడు ఆదివారం నాడు విజయనగరంలో పర్యటించారు. పలు అభివృద్ధి పనుల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే శక్తి భోగాపురం ఎయిర్ పోర్ట్‌కి ఉందని తెలిపారు. 2026 జూన్ నెలలోపు ఎయిర్ పోర్ట్ ప్రారంభించాలని నిర్ణయించుకున్నామని అన్నారు. ప్రాజెక్ట్ పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. ప్రతినెల ఎయిర్ పోర్ట్ పనులను పరిశీలించి వేగవంతం చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు 36.6 శాతం పనులు పూర్తి అయ్యాయని స్పష్టం చేశారు. అనుకున్న సమయానికి ముందే పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఉదాన్ స్కీమ్ వల్ల భారతదేశ విమానయాన శాఖ ప్రపంచంలోనే ఉన్నతంగా తయారైందని మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

జలహారతులను పునరుద్ధరిస్తాం: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మరోవైపు.. కృష్ణా, గోదావరి సంగమం దగ్గర జలహారతులు పునరుద్ధరిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. జలహారతులపై మంత్రుల కమిటీ భేటీ అయింది. దేవస్థానాలకు త్వరలో కొత్త పాలకమండళ్లు నియమిస్తామని తెలిపారు. కింద 160 ఆలయాలు పున: నిర్మిస్తామని ఆనం రామనారాయణరెడ్డి వివరించారు. ఆలయ భూములు పరిశీలించి ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు. రూ.50వేల కంటే తక్కువ ఆదాయం ఉన్న ఆలయాలకు ఆర్థిక సాయం పెంచుతున్నట్లు ప్రకటించారు. తిరుమల నుంచే దేవాదాయ శాఖలో ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. ఏ చిన్న ఆరోపణలు వచ్చినా నివేదికలు తెప్పించుకుంటున్నామని అన్నారు. నెల్లూరు జిల్లాలో ఐదుగురు దేవాదాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మరో వివాదాస్పద అధికారిపై విచారణ చేపడతామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

## పాకిస్థాన్‌కు 'మోదీ' వంటి నాయకుడు అవసరం!



దుబాయ్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో భారత్ మరింత అభివృద్ధి చెందుతోందని, పాకిస్థాన్‌కు కూడా అటువంటి నేత అవసరమని ప్రముఖ పాక్-అమెరికన్ వ్యాపారవేత్త సాజిత్ తరార్ పేర్కొన్నారు. దూరదృష్టితో గతంలో భారత్ తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుతం ఫలాలు అందిస్తున్నాయని చెప్పారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలపై మాట్లాడుతూ.. ట్రంప్ విజయం సాధిస్తే అమెరికా పూర్వ వైభవం సాధిస్తుందన్నారు. "భారత్‌తో పాటు అమెరికాలో పనిచేసే భారతీయులకు మోదీ ఇచ్చిన జాతీయవాద నినాదం ఎంతో ప్రయోజనం చేకూర్చింది. కొన్ని కీలక రంగాల్లో వారిదే పైచేయి. వాషింగ్టన్‌లో అది స్పష్టంగా కనిపిస్తుంది. టెక్ దిగ్గజాల పెరుగుదలతో ప్రవాస భారతీయులను మరింత బలోపేతం చేస్తోంది. దీని నుంచి పాకిస్థాన్ నేర్చుకొని.. విద్యపై ఎక్కువ దృష్టి పెట్టాలి" అని అని పాకిస్థానీ-అమెరికన్ వ్యాపారవేత్త వెల్లడించారు. భారత తొలి ప్రధాని నెహ్రూ, నాటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌ల ఆలోచనలకు అనుగుణంగా ఏర్పడిన ఐఐటీ, ఐఐఎంలు దీర్ఘకాల ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఇలా దీర్ఘకాల లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని పెట్టుబడి పెడితే ఇలాంటి ఫలితాలే వస్తాయని ప్రశంసలు కురిపించారు.

### ట్రంప్ అధికారంలోకి వస్తే..

1990ల్లో అమెరికాకు వెళ్లిన తరార్‌కు.. పాక్ ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. బాల్టీమర్‌కు చెందిన ఆయన డొనాల్డ్ ట్రంప్ పార్టీకి మద్దతుదారు. ట్రంప్ మళ్లీ అధికారంలోకి వస్తే అమెరికా తిరిగి గొప్ప మార్గంలో పయనిస్తుందని అభిప్రాయపడిన ఆయన.. రాజకీయాల్లోకి రాకముందే ఆయన డబ్బులు సంపాదించారని అన్నారు. అమెరికాను మళ్లీ గొప్ప స్థాయిలో ఉంచేందుకే ట్రంప్ కృషి చేస్తున్నారని అన్నారు. డెమొక్రాట్ నాయకుల విషయంలో ఇలా కాదన్నారు. ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కావడం చైనాకు సవాల్‌లేనని, బీజింగ్ విధానాలను ఆయన అనేక వేదికలపై విమర్శించారని గుర్తుచేశారు.

## యూ అంటే యూటర్న్.. మోదీ ప్రభుత్వంపై ఖర్గే సెటైర్లు..



ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి కేంద్రప్రభుత్వం ఏకీకృత పెన్షన్ స్కీమ్ పేరిట కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ఉద్యోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుం దంటూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. దేశ పురోగతి కోసం కష్టపడి పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులను చూసి గర్వపడుతున్నామన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన యునిఫైడ్ పెన్షన్ స్కీమ్(యుపిఎస్) ఉద్యోగుల సంక్షేమం, సురక్షితమైన భవిష్యత్తు పట్ల తమ ప్రభుత్వ నిబద్ధతను చూపుతుందన్నారు. ఉద్యోగుల భవిష్యత్తుకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరమని ప్రధాని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే స్పందిస్తూ.. ప్రధాని మోదీని టార్గెట్ చేశారు. యూపీఎస్‌లో యూ అంటే మోదీ ప్రభుత్వ యూటర్న్ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి అధికార అహంకారాన్ని జూన్4న దేశ ప్రజలు మట్టుబెట్టారని, అప్పటినుంచి ప్రతి విషయంలో మోదీ ప్రభుత్వం యూటర్న్ తీసుకుంటుందని ఖర్గే విమర్శించారు.

### మహిళలపై నేరాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం

ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యుపిఎస్)పథకంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. యూపీఎస్‌లో యూ అంటే మోడీ ప్రభుత్వం యూ టర్న్ అని ఖర్గే వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత విపక్షాలు బలం పుంజుకోవడంతో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తన ప్రధాన నిర్ణయాల నుంచి వెనక్కి తగ్గడం ప్రారంభించిందని ఖర్గే తెలిపారు.

### విజయ్ అనేక సవాళ్లను అధిగమించాలి..

జూన్ 4 తర్వాత ప్రధాని దురహంకారానికి జనం అడ్డుకట్ట వేశారన్నారు. తమ నిరసనల ద్వారా మోడీ ప్రభుత్వం దీర్ఘకాలిక మూలధన లాభాలు/సూచికకు సంబంధించి బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయాలను ఉపసంహరించుకోవడం, జాయింట్ పార్లమెంటరీ కమిటీకి వక్ఫ్ బిల్లును పంపడం, డ్రాఫ్ట్ బ్రాడ్‌కాస్టింగ్ బిల్లును ఉపసంహరించుకోవడం, బ్యూరోక్రసీలో పార్శ్వ ప్రవేశాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం వంటి నిర్ణయాలు తీసుకుందన్నారు. ఈ నిరంకుశ ప్రభుత్వం నుంచి 140 కోట్ల మంది భారతీయులను రక్షించడంతోపాటు జవాబుదారీతనాన్ని కొనసాగిస్తామని ఖర్గే ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యార్థులకు గుడ్ న్యూస్..రేపు సెలవు

హైదరాబాద్ : ఈ నెలలో విద్యార్థులకు వరుస సెలవుల రావడంతో ఎంజాయ్ చేస్తున్నారు. ఆగస్టు 15 మొదలుకుని 19 వరకు వరుస సెలవులు వచ్చాయి. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం, 16న వరలక్ష్మీ వ్రతం సెలవులు రాగా, శనివారం స్కూల్స్ కు వెళ్లారు. మళ్లీ ఆదివారం హాలీడే రాగా, సోమవారం రాఖీ పూర్ణిమ సందర్భంగా వరుసగా రెండు రోజులు సెలవులు వచ్చాయి. దీంతో నాలుగు రోజుల పాటు పండుగ చేసుకున్నారు. హాస్టల్స్లో ఉండే విద్యార్థులు శనివారం లీవ్ తీసుకుని.. ఐదు రోజుల పాటు ఎంజాయ్ చేశారు. ఇప్పుడు కూడా వరుసగా రెండు రోజులు సెలవులు వచ్చాయి. ఆగస్టు 26న సెలవు దినంగా ప్రకటించాయి ఇరు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలు. ఇరు రాష్ట్రాల్లో ఆగస్టు 26న హాలీడే రానుంది. ఈ సోమవారం.. కృష్ణాష్టమి సందర్భంగా ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాయి. దీంతో సోమవారం నాడు విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు పని చేయవు. దీంతో వరుసగా రెండు రోజులు సెలవులు వచ్చినట్లయ్యింది. ఆదివారం ఆట పాటల్లో మునిగి తేలినా.. సోమవారం కూడా సెలవును ఎంజాయ్ చేయొచ్చు స్టూడెంట్స్. ఒకసారే ఫ్యామిలీ అంతా టైమ్ స్పెండ్ చేసే సమయం దొరికినట్లయ్యింది. ఆగస్టు నెల మొదలైందంటే శ్రావణ మాసం, పండుగలు, పబ్బాలు మొదలౌతుంటాయి. మరో వైపు వానలు ముంచెత్తుతుంటాయి. ఈ క్రమంలో కొన్ని అఫీషియల్.. మరికొన్ని అన్ అఫీషియల్ హాలీడేస్ వస్తాయి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com